www.prajamantalu.com

సంపుటి : 5
సంచిక : 11
పేజీలు : 8
వెల : రూ. 4

# ప్రజా మంటలు


Prajamantalu Jagtial

మాఅక్షరాలు – నిజాల నిప్పుకణికలు

ఎడిటర్ : సిహెచ్.వి ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri






## 14 ఎంపీ సీట్లు గెలుస్తాం..

- బీఆర్ఎస్, బీజేపీ.. రెండు పార్టీలు ఒక్కటే
- కాంగ్రెస్ ఓడించాలని భ్రమలు పడుతున్నాయి
- ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయి
- మణుగూరు ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 11 (ప్రజా మంటలు): తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. మహబూబ్ నగర్ లో తొలి సభ నిర్వహించి ఎన్నికల సమర శంఖారాన్ని పూరించింది. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ప్రజాదీవెన సభ నిర్వహించింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ను లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడించాలని భ్రమలు పడుతున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. మణుగూరు సభ వేదికగా బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. తాము గేట్లు తెరిస్తే గులాబీ పార్టీలో ఎవరూ మిగలరని స్పష్టంచేశారు. కేసీఆర్ ఫ్యామిలీ తప్ప అందరూ కాంగ్రెస్ లోకి వచ్చేస్తారని అన్నారు. బీజేపీ ప్రకటించిన 9 సీట్లలో బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రకటించిన 4 సీట్లలో బీజేపీ అభ్యర్థులను ప్రకటించడంలేదన్నారు. వీళ్ల అవగాహన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు పేరును ఎందుకు ప్రకటించలేదు? అని నిలదీశారు. గులాబీ పార్టీకి దిక్కులేదా? అని ప్రశ్నించారు. మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత పేరు ఎందుకు ప్రకటించలేదు? ఆమెకు టికెట్ ఇవ్వరా? అని అడిగారు. కేసీఆర్, హరీష్ రావు ప్రాతినిధ్య వహిస్తున్న మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ కు అభ్యర్థి దొరకడంలేదా? అన్నారు. నిజామాబాద్ లో కవితకు టికెట్ ఎందుకు ఇవ్వడం లేదు? ప్రజలు మళ్లీ బండకేసి కొడతారని అనుమానమా? అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ లో గతంలో పోటీ చేసిన



మిగతా 2లో..

## భద్రాద్రి వేదికగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

- పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్
- డబుల్ ఇళ్ల పేరుతో పేదలకు కెసిఆర్ మోసం
- డబుల్ ఇళ్లున్న ఊరుచూపితే ఓట్లు అడగబోం
- కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్
- ఎన్ని ఇళ్లు కట్టించారో చూపాలని బిజెపికి కూడా సవాల్
- వరదనీటి కరకట్ట నిర్మించేందుకు 500కోట్లు మంజూరు

వార్త 2లో



## మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

### లక్షమంది మహిళలు వచ్చే అవకాశం

### వారికి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్, మార్చి 11 (ప్రజా మంటలు): సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మిగతా 2లో..

## అన్ని రాష్ట్రాల అధికారులతో సీఈసీ భేటీ

### ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష

### ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం!?




3లో..

## హుస్సేన్‌సాగర్ అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో

### ప్రజలకు అంకితం కానున్న మరో కొత్త ప్రాజెక్టు

హైదరాబాద్,మార్చి 11 (ప్రజా మంటలు): కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో భాగ్యనగరంలో పర్యాటకానికి సంబంధించిన మరో కొత్త ప్రాజెక్టు ప్రజలకు అంకితం కానుంది. అత్యాధునిక సాంకేతికతతో వాటర్ స్క్రీన్, మ్యూజికల్ ఫౌంటేన్ పై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షోను మిగతా 3లో..





## ఇందిరమ్మ సాయంలో ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక సాయం

### వారికి అదనంగా మరో లక్ష ఇవ్వనున్న ప్రభుత్వం

### 6లక్షల సాయం అందిస్తామన్న భట్టి

వార్త 2లో

### రామానాయుడు స్టూడియో భూముల అమ్మకం

## స్టే పొడిగించిన సుప్రీం కోర్టు

## దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

### మరింత విస్తరించనున్న డ్రోన్ సాంకేతికత

### సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ

### మరోమారు తమదే అధికారమని ధీమా



న్యూఢిల్లీ, మార్చి 11 (ప్రజా మంటలు):భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి దీదీల విజయగాథలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రూ.2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బృందాలకు రూ.8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు. ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని.. మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో మహిళల జీవితాలు దుర్భరంగా ఉండేవి. వారికి సాయం చేయడానికి బీజేపీ అన్నివిధాలా సహకరిస్తోంది. మరుగుదొడ్ల ఉపయోగం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం, కలప, బొగ్గు వంటి వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, బ్యాంకు ఖాతాల ఆవశ్యకత వంటి అనేక విషయాలను మహిళలకు వివరించాను. ఇలా చేసినందుకు నన్ను కాంగ్రెస్ వంటి పార్టీలు ఎగతాళి చేసి, అవమానించాయి. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ.8 లక్షల కోట్లకుపైగా మహిళలకు పంపిణీ చేశాం.

## పేదల కష్టాలు తెలుసుకున్న రాహుల్


### ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరగాలి

### మీడియా సమావేశంలో విహెచ్



న్యూఢిల్లీ, మార్చి 11 (ప్రజా మంటలు): : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్రలో రైతులు, పేదల కష్టాలు తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్నారని కాంగ్రెస్ మాజీ ఎంపీ. వి హనుమంతరావుతెలిపారు. సోమవారం నాడు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరగాలని రాహుల్ గాంధీ చెప్పారన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తే మన జీవితాలు బాగుంటాయని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్ డెడ్ లైన్ తీసేసి, రిజర్వేషన్ పెంచుతామని రాహుల్ చెప్పారని అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని తెలిపారు. తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటిస్తారని తెలిసింది. తెలంగాణలోని బీసీలకు ప్రధాని మోదీ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పర్యటించే ముందు బీసీలకు రిజర్వేషన్లపై సరైన హామీ ఇవ్వాలని కోరారు. గతంలో ప్రధానిని తాను కలిసిన సమయంలో బీసీలకు రిజర్వేషన్లు గురించి మాట్లాడితే ఇంతవరకు ఎలాంటి హామీ ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీల రిజర్వేషన్ పెంచాలని హనుమంతరావు డిమాండ్ చేశారు.

## ప్రజా నాడి




## ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించాల్సిందే

### నేడే ఇసికి అందచేయాలని ఎస్.బి.ఐ.కి సుప్రీం ఆదేశాలు

### మరింత గడువు ఇవ్వాలన్న అభ్యర్థతను తోసిపుచ్చిన ధర్మాసనం



న్యూఢిల్లీ, మార్చి 11 (ప్రజా మంటలు): ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి భారతీయ స్టేట్ బ్యాంకు ఎస్‌బీఐకి అదనపు గడువు ఇవ్వలేమని సుప్రీం తేల్చిచెప్పింది. మంగళవారం లోగా వెల్లడించాల్సిదేనని స్పష్టం చేసింది అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మార్చి 12లోగా విరాళాల వివరాలు వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా బహిర్గతపర్చాలని ఈసీకి స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్‌బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్‌బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దాతలు, గ్రహీతల వివరాలను వేర్వేరుగా భద్రపర్చామని, వాటిని మ్యాచ్ చేసి వివరాలను ఇచ్చేందుకు మరింత సమయం కావాలని బ్యాంకు తరఫు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడించాలని మేం ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. ఏ దాత నుంచి ఏ గ్రహీత ఎంత తీసుకున్నారన్న వివరాలను మ్యాచ్ చేసి మేం చెప్పమనలేదు. ఎన్ని బాండ్లను జారీ చేశారన్న వివరాలను ఉన్నది ఉన్నట్లుగా ఈసీకి ఇవ్వమని ఆదేశించాం. గత 26 రోజులుగా దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆ సమాచారమేదీ మీరు చెప్పలేదు. మార్చి 12 సాయంత్రం పనిగంటలు ముగిసేలోగా దాతల వివరాలను మీరు ఈసీకి అందజేయాల్సిందే'

మిగతా 2లో..

## స్వామి సన్నిధిలోనే భట్టికి అవమానం

### సిఎం రేవంత్ క్షమాపణలు చెప్పాల్సిందే

### ఎమ్మెల్సీ కవిత డిమాండ్

వార్త 2లో

## పౌరసత్వ సవరణ చట్టం -2019 అమలుకు చర్యలు

### గెజిట్ విడుదల చేసిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ

వార్త 2లో

## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

వార్త 3లో

## బ్రిటన్ యువరాణి ఫొటో విడుదల

2లో..

మొదటి పేజీ తరువాయి

## 14 ఎంపీ సీట్లు గెలుస్తాం..

శ్రీనివాస్ యాదవ్ కొడుకుకి టికెట్ ఎందుకు ఇవ్వడంలేదు? అని రేవంత్ నిలదీశారు.లోక్ సభ ఎన్నికల విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు పార్టీకి కార్యకర్తలే బలమని స్పష్టం చేశారు. వారే హస్తం పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ 9 స్థానాలు గెలిచింది. ఒక్కస్థానంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. 10 స్థానాలకుగాను 9 సీట్లు గెలిపించినందుకు ఓటర్లకు రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఇప్పటికే మహలక్ష్మి, గృహజ్యోతి , ఆరోగ్యశ్రీ పథకాలను ఇచ్చిన మాట ప్రకారమే అమలు చేస్తున్నామన్నారు. మరో గ్యారంటీని అమలు చేయడానికి ఖమ్మంలో శ్రీకారం చుట్టామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. పేదల ఇళ్లను దేవాలయాలుగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ. 22, 500 కోట్లు కేటాయించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలను పదేళ్లపాటు మోసం చేశారని మండిపడ్డారు.

## మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు ఒక లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుండి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉంచిన సీట్ల వద్దకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, పాల్గొంటున్న మహిళలకు సరిపడ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బ్యారికేడింగ్, ప్రత్యేక క్యూ లైన్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు..ఈ సమావేశంలో డిజిపి రవి గుప్త, అడిషనల్ డీజీ అభిలాష బిస్త్, సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానీయా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్లు అనుదీప్ ,గౌతమ్ , సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ, సిటీ అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్ జిత్ మాన్, రోడ్లు భవనాలు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

మహిళలకు చిన్నపాటి సాయం చేసినా వారు ఇతరులకు సాయం చేస్తారనేది నా అనుభవంలో తెలుసుకున్నాను. తమ కుటుంబాల కోసం ఆలోచించే రాజకీయ నాయకులు ఈ అంశాల గురించి ఎప్పుడూ అర్థం చేసుకోలేరు' అని మోదీ విమర్శించారు. 'సశక్త్ నారీ-విక్షిత్ భారత్' కార్యక్రమంలో భాగం గా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు రుణాలుగా దాదాపు రూ.8,000 కోట్లను మోదీ పంపిణీ చేశారు.

## ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించాల్సిందే

అని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ఆ వివరాలను బహిర్గతపర్చాలని ఈసీకి సూచించింది. బాండ్ల వివరాలు తెలియజేసేందుకు తాము మరింత సమయం ఇవ్వాలని ఎస్బీఐ తరఫున హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. రేపు ఈసీకి సమర్పించాలని, 15వ తేదీ లోపు సాయంత్రం 5 గంటల్లోపు ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో వివరాలు అప్ లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఎస్బీఐ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఎస్బీఐకి చెంప పెట్టు లాంటిదని సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ అభిప్రాయ పడ్డారు. కోర్టు ఉత్తర్వులకు సంబంధించి ఎస్బీఐ చైర్మన్ అఫిడవిట్ ÷ల్ చేయాలని కోరారు. కోర్టు ఉత్తర్వులు పాటించకకుంటే ధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2019 ఏప్రిల్ 12వ తేదీతో ఉన్న ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎస్బీఐ తెలియజేయాల్సి ఉంది. ఎలక్టోరల్ బాండ్ కొనుగోలు చేసిన తేదీ, పేరు, బాండ్ విలువ, బాండ్ రిడీమ్ చేసుకున్న పార్టీ వివరాలు, తేదీ వెల్లడించాల్సి ఉంది. అందుకోసం ఎస్బీఐ సమయం కోరగా, సుప్రీం కోర్టు నిరాకరించింది

## రామానాయుడు స్టూడియో భూముల అమ్మకం:స్టే పొడిగించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,మార్చ్11(ప్రజా మంటలు): విశాఖ రామానాయుడు స్టూడియోపై సుప్రీంకోర్టు స్టే పొడిగించింది.ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. స్టూడియో భూముల అమ్మకాలపై సుప్రీంకోర్టులో సోమవారం నాడు విచారణ జరిగింది. విచారణలో భాగంగా స్టూడియో భూముల అమ్మకాలపై పలు అంశాలను కోర్టు దృష్టికి పిటీషనర్లు తీసుకువచ్చారు. వాదనలు విన్న అనంతరం స్టూడియో భూముల అమ్మకాలపై స్టేను పొడిగించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. రామానాయుడు స్టూడియోకి ఇచ్చిన భూముల అమ్మకానికి ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలపై గతంలో సుప్రీం స్టే విధించింది.రామానాయుడు స్టూడియో భూములపై ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సమాధానమిచ్చేందుకు సమయం కావాలని పిటీషనర్ వెలగపూడి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అంతవరకూ గతంలో ఇచ్చిన స్టేని కొనసాగించాలని కూడా పిటీషనర్ వెలగపూడి కోరారు. వెలగపూడి అభ్యర్ధనను జస్టిస్ అభయ్ఓకా నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది. దాంతో తదుపరి విచారణను 6 వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

## భద్రాద్రి వేదికగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

భద్రాద్రి కొత్తగూడెం,మార్చ్11((ప్రజా మంటలు): భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భగవంతుడి సన్నిధిలో ఈ కార్యక్రమం ప్రారంభించడంఆనందంగా ఉందన్నారు. అన్నింటికి మించి కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా నుంచి కార్యక్రమం చేపట్టడం మరింతి ద్విగుణీకృతంగా ఉందన్నారు. సోమవారం భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నాడు ఇందిరమ్మ పాలనలో ఉంటే నేడు ప్రజా పాలనలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల పథకం అని అన్నారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉండేలా పేద వాళ్ళు ఆత్మ గౌరవంతో బతికేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇంటి పట్టా ఆడబిడ్డ పేరు మీద ఇస్తామన్నారు. డబ్బా ఇళ్ళు వద్దు పండగ పూట బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు అంటూ పేదల కలల మీద కేసీఆర్ రాజకీయ వ్యాపారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మోసానికి కాలం చెల్లిందని తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెట్టారన్నారు. ఇలా పదేళ్లు ప్రజలను మోసం చేశారని అన్నారు. బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని.. పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని.. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాంమని.. పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు. 2022 నాటికి అందరికి ఇళ్లు అని చెప్పి మోడీ మోసం చేశారని అన్నారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో పాటు బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు కూడా ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. 'తెలంగాణలో ఎన్ని ఇళ్ళు ఇచ్చారో బీజేపీ నాయకులు చెప్పాలి. ఢిల్లీలో రైతులను తుపాకీ తూటాలకు బలి తీసుకుంది మోదీ సర్కార్. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ బీజేపీ నేతలని నిలదీయాలి. కేసీఆర్, మోదీనీ బహిరంగ సభలో బండకేసి ఉతుకుతాం' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హమీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉందని భట్టి పేర్కొన్నారు. అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని.. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని.. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే.. తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కమ్యూనిస్టుల మధ్య గతంలో వైరుధ్యాలున్నా నేడు కాంగ్రెస్ సీపీఐ కలసి పనిచేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదన్నారు. రామాలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల చెప్పారని.. రిటైనింగ్ వాల్ కోసం రూ.500 కోట్లు ఈరోజే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 92 రోజుల్లోనే గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మరోసారి స్పష్టం చేశారు.

# సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య మరో వందేభారత్

### నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,మార్చ్11(ప్రజా మంటలు):
దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే 12న మంగళవారం దేశవ్యాప్తంగా రూ.85,000 కోట్ల విలువైన 6 వేల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు దేశంలోని వివిధ స్టేషన్ల మధ్య 10 కొత్త వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అయితే వీటిలో మన తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్-విశాఖపట్టణం మధ్య నడవనున్న రెండో వందే భారత్ రైలును కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రారంభంకానున్న మూడో వందే భారత్ రైలు కావడం విశేషం. ఈ ట్రైన్ ఈనెల 13 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు వారానికి ఆరు రోజులు నడుస్తుంది. గురువారం మినహా, రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య మెరుగైన కనెక్టివిటీని అందించనుంది. రైలు నంబర్ 20707 ట్రైన్ సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ నుంచి ఉదయం 05:05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 01:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మరో రైలు నంబర్ 20708 ట్రైన్ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 02:35 గంటలకు బయలుదేరి రాత్రి 11:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ వందే భారత్ రైలుతో పాటుగా 55 వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ స్టాల్స్, 3 పీఎం గతిశక్తి కార్గో టెర్మినల్స్, 4 గూడ్స్ షెడ్స్, ఒక పీఎం జన్ఔషధీ కేంద్రం, 2 రైల్ కోచ్ రెస్టారెంట్లను ప్రధాని ప్రారంభించనున్నారు. దీంతోపాటు కాజీపేట్-బల్లార్షా, కాజీపేట్- విజయవాడ మధ్యన నిర్మిస్తున్న మూడో లైన్‌లో రెండు మార్గాల్లోని రెండు సెక్షన్లలో పూర్తయిన ట్రాక్‌లను ప్రారంభించనున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో పలు పనుల ప్రారంభం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ(పనీటతి), రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్రెయిన్ డెడ్‌కు గురయిన ఇద్దరు వ్యక్తులు

### అవయవ దానానికి ముందుకు వచ్చిన కుటుంబాలు

హైదరాబాద్,మార్చ్11(ప్రజా మంటలు):: ఇద్దరు వ్యక్తులు బ్రెయిన్‌డెడ్‌కు గురయ్యారు. వారిద్దరికి చెందిన అవయవాలను దానం చేసి వారి కుటుంబ సభ్యులు గొప్ప మనసు చాటుకున్నారు. బ్రెయిన్ డెడ్‌కు గురైన వారిలో ఒకరు రైతు కాగా, మరొకరు పోలీసు కానిస్టేబుల్. కరీంనగర్ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ గంగాధర అంజయ్య(49) మార్చి 2వ తేదీన బైక్ ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అంజయ్యను కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ్నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి తరలించారు. ఐసీయూలో నాలుగు రోజులు ఉంచి చికిత్స అందించారు. మార్చి 10వ తేదీన మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో అంజయ్య బ్రెయిన్‌డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. నల్లగొండ జిల్లాలోని దోనకల్ గ్రామానికి చెందిన 28 ఏండ్ల యాశ చిత్తరంజన్ రెడ్డి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను రైతు కూడా. మార్చి 5వ తేదీన ఆయనకు తీవ్రమైన తలనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నల్లగొండలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ్నుంచి మలక్‌పేటలోని యశోదకు తరలించారు. నాలుగు రోజుల పాటు ఐసీయూలో ఉంచినప్పటికీ అతని ఆరోగ్యం మెరుగుపడలేదు. మార్చి 9వ తేదీన మధ్యాహ్నం 2:05 గంటలకు బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు తెలిపారు. ఇక ఈ ఇద్దరు బ్రెయిన్ డెడ్‌కు గురి కావడంతో వారి అవయవాలను దానం చేసేందుకు జీవన్ దాన్ సంస్థ కుటుంబ సభ్యులను ఒప్పించింది. ఇద్దరికి సంబంధించిన కిడ్నీలు, కార్నియాతో పాటు లివర్‌ను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ఇద్దరి నుంచి 9 అవయవాలను దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు.

## స్వామి సన్నిధిలోనే భట్టికి అవమానం

### సిఎం రేవంత్ క్షమాపణలు చెప్పాల్సిందే

### ఎమ్మెల్సీ కవిత డిమాండ్

నల్లగొండ,మార్చ్11(ప్రజా మంటలు):
సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖను అవమానించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇది చాలా దౌర్భాగ్యమని.. సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఆమె సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ లో పూలే విగ్రహం పెట్టాలని స్పీకర్‌కు వినతిపత్రం ఇస్తే ఆనాడు కూడా దళితుడుకి వినతిపత్రం ఇచ్చారని రేవంత్ అవమానించారని గుర్తు చేశారు. అప్పుడు ఓపికపట్టామని.. ఇవాళ సాక్షాత్తు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా భట్టి విక్రమార్కను అవమానించారన్నారు. సీఎం వెంటనే భట్టి విక్రమార్క, కొండా సురేఖలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఇవాళ మహిళలకు 47శాతం రిజర్వేషన్లతో ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్‌రెడ్డి అబద్దాలు చెప్పారన్నారు. గురుకులాల్లో 85శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు కేసీఆర్ జీవో ఇచ్చారని.. దాన్ని కాంగ్రెస్ తీసివేసిందన్నారు. సీఎం చెప్పేవన్నీ అబద్ధాలేనని.. యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. విద్యార్థులను మోసం చేయొద్దని.. బీసీలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందు కోసమే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణన విషయంలో కాలయాపన చేయొద్దని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. ఖచ్చితంగా లోకల్ బాడీ ఎన్నికలకు ముందే 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అందరికీ అండగా తాము అండగా ఉంటామని.. జై భీం.. జై బీసీ, జై పూలే నినాదంతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ సాయంలో ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక సాయం

### వారికి అదనంగా మరో లక్ష ఇవ్వనున్న ప్రభుత్వం

### 6లక్షల సాయం అందిస్తామన్న భట్టి

భద్రాచలం,మార్చ్11(ప్రజా మంటలు):
పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. సోమవారం 'ఇందిరమ్మ ఇళ్ల పథకం'ను సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో ప్రారంభించారు. ఈ పథకం కింద అర్హులకు ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందించనుంది. కాగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమరో గుడ్ న్యూస్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా దళితులు, గిరిజనులకు మరో రూ.లక్ష అదనంగా.. ఇంటి నిర్మాణానికి మొత్తం రూ.6 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఇళ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని.. ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున అర్హులందరికీ ఇళ్లు రాబోతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. 'రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. ఇచ్చిన హమీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం.' అని భట్టి పేర్కొన్నారు. భద్రాచలం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఆలయ అభివృద్ధికి నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని ధ్వజమెత్తారు. గోదావరిపై వంతెన, మంచినీటి సదుపాయం, భద్రాచలం అభివృద్ధికి పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అలాగే, గత ప్రభుత్వాలు నిర్మించిన ఇళ్లకు సైతం త్వరలోనే పట్టాలిస్తామని అన్నారు. నలుగు విడుతల్లో సాయం అందిస్తామని అన్నారు.

# భట్టిని కింద కూర్చోబెట్టారు

# దళితజాతికి తీరని అవమానం

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శలు

హైదరాబాద్,మార్చి11(ప్రజా మంటలు): యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి సాక్షిగా డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... రెడ్డి నాయకుల దగ్గర ఒక ఎస్సీ బిడ్డను క్రింద కూర్చోబెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సతీమణినిపైన కూర్చోబెట్టి బీసీ బిడ్డ అయిన కొండా సురేఖను కింద కూర్చోబెట్టారన్నారు. దేవుడి దగ్గరే ఇంత అవమానం జరిగితే దళిత జాతి ఎక్కడ చెప్పుకోవాలి?... ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైనా భట్టి విక్రమార్కనే అవమానించారన్నారు. 4 యేండ్ల స్వాతంత్ర భారతంలో దళితులకు కాంగ్రెస్ పార్టీలో అవమానం జరుగుతుందన్నారు. యావత్ దళిత జాతిని ఈరోజు అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి భట్టి విక్రమార్క ఫోటో పక్కన పెడుతున్నారని.... ప్రభుత్వ యాడ్స్‌లో డిప్యూటీ సీఎం ఫోటోను పక్కన పెట్టారన్నారు. జరిగిన ఘటనపై నయా దేశ్ ముఖ్ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విసునూరి రామచంద్ర రెడ్డి లాంటి వాడు రేవంత్ రెడ్డి అని... భట్టి విక్రమార్కకు జరిగిన అవమానంపై కాంగ్రెస్ పార్టీ హైకామండ్ స్పందించాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటన జరగకుండా చూడాలని బాల్క సుమాన్ డిమాండ్ చేశారు.

## టీ-శాట్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డి

హైదరాబాద్,మార్చి11(ప్రజా మంటలు): తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ టీ-శాట్ నెట్వర్క్ ఛానల్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఐటీ శాఖ అదనపు కార్యదర్శి కిరణ్ కుమార్, ఇతర సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి.. బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వ రంగ ఛానళ్లలో నెంబర్ వన్‌గా టీ-సాట్ ను తీర్చిదిద్దడమే లక్ష్యమని వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వ ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఛానల్ విస్తరణ ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికే అకడమిక్, కాంపిటేటివ్ రంగాల్లో అందిస్తున్న సేవల్ని మరింత విస్తృతపర్చటం సహా.. విద్య, వైద్యం, వ్యవసాయం, శాస్త్ర, సాంకేతికత రంగాల్లోకి టి-సాట్ నెట్వర్క్ తీసుకెళ్తామని తెలిపారు, ప్రస్థుతం నడుస్తున్న నిపుణ, విద్యా ఛానళ్లకు అదనంగా మరిన్ని చానళ్లను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తామన్నారు వేణుగోపాల్ రెడ్డి.ప్రభుత్వరంగ ఛానళ్లలో నెంబర్ వన్‌గా టీ-సాట్ ను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు వేణుగోపాల్‌రెడ్డి. తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ టి-శాట్ నెట్వర్క్ ఛానల్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజాప్రభుత్వ ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఛానల్ విస్తరణ ఉంటుందని బిగ్‌టీవీ ఇంటర్వ్యూలో తెలిపారు. నిపుణ, విద్యా ఛానళ్లకు అదనంగా మరిన్ని చానళ్లను తీసుకువస్తామని తెలిపారు. బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి సీనియర్ జర్నలిస్ట్. జర్నలిజంలో ఆయనకు 17 సంవత్సరాల అనుభవం ఉంది. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతల మండలం కొరటికల్ ఆయన స్వగ్రామం. విద్యార్థిగా ఉన్నపుడే ఆయన తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ క్రియాశీలకంగా వ్యవహరించారు.

# ఉత్తర్ ప్రదేశ్‌లో ఘోర బస్సు ప్రమాదం

### బస్సుపై తెగి పడిన హైటెన్షన్ వైరు

### పలువురు ప్రయాణికులు సజీవ దహనం

గాజీపూర్,మార్చి11(ప్రజా మంటలు):
ఉత్తర్ ప్రదేశ్ లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. గాజీపూర్ జిల్లాల్లో బస్సుపై హైటెన్షన్ కరెంట్ వైరు తెగి పడింది. దీంతో ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగాయి. ఈ బస్సు 35 మంది పెళ్లి బృందంతో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కొంత సజీవ దహనమయ్యారు. ఈ విషయాన్ని గాజీపూర్ జిల్లా ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. బస్సులో మంటల చెలరేగగానే స్థానికులు స్పందించారు. వెంటనే బస్సు వద్దకు చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాద సమాచారం తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే బస్సు దగ్ధమైంది.ప్రమాద సమయంలో అగ్నికీలలు భారీగా ఎగిసిపడ్డాయి. దీంతో నిమిషాల వ్యవధిలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఆరుగురి మృతదేహాలను బయటకు తీశారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషయంగా ఉందని తెలుస్తోంది. ఈ బస్సు ప్రమాదంతో పెళ్లింట విషాదం నెలకొంది.


## 42 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన మమతా బెనర్జీ

బహరామ్‌పుర్,మార్చి11(ప్రజా మంటలు):
పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతాబెనర్జీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని నిర్ణయించుకున్న దీదీ.. రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అందులో మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్, ప్రస్తుత ఎంపీ మహువా మొయిత్రా పేర్లు కూడా ఉన్నాయి. మొత్తం 8 మంది సిట్టింగ్ ఎంపీలకు తిరిగి దక్కలేదు. టికెట్ దక్కని వారిలో ఎంపీ నుస్రత్ జహాన్ కూడా ఉన్నారు. బహరామ్‌పుర్ నుంచి మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్ బరిలో దిగనున్నారు. హుగ్లీ నుంచి నటి రచనా బెనర్జీకి అవకాశం కల్పించారు. ఆమె తెలుగులో బావగారు బాగున్నారా..?తో పాటు మూవీస్‌లో హీరోయిన్‌గా నటించారు. ఇక అవినీతి ఆరోపణలపై పార్లమెంటు సభ్యత్వం కోల్పోయిన మహువా మొయిత్రా మరోసారి కృష్ణానగర్ నుంచి పోటీ చేయనున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒక స్థానం నుంచి పోటీకిగానూ సమాజ్‌వాదీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో చర్చలు జరుపుతున్నట్లు మమతా తెలిపారు. అస్సాం, మేఘాలయాలోనూ పోటీ చేస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం పశ్చిమబెంగాల్‌లో ఎవరితోనూ పొత్తులు లేవని మమతాబెనర్జీ స్పష్టం క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలోని మొత్తం 42 పార్లమెంట్ నియోజకవర్గాల్లో టీఎంసీ అభ్యర్థులు పోటీలో ఉంటారన్నారు. అదేసమయంలో మమతాబెనర్జీ ఆదివారం లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో మెగా ర్యాలీ ద్వారా మమతా బెనర్జీ ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించారు. దీదీ ర్యాలీకి రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మందిని టీఎంసీ సమీకరించింది. కేంద్ర ప్రభుత్వం బెంగాల్‌కు బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందంటూ ఫైర్ అయ్యారు. బెంగాలోని 42 స్థానాల్లో బీజేపీని ఓడించి తీరుతామని దీదీ శపథం చేశారు.

## బ్రిటన్ యువరాణి ఫొటో విడుదల

న్యూఢిల్లీ,మార్చి11(ప్రజా మంటలు):
బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ గత జనవరి నుంచి అదృశ్యమయ్యారు. కడుపులో ఆమెకు శస్త్ర చికిత్స జరిగిందని వాదనలు వినపడ్డాయి. అప్పటి నుంచి ఆమె అధికారికంగా ఎక్కడా కనిపించలేదు. దీంతో సోషల్ మీడియాలో రకరకాలైన వాదనలు పుట్టుకొచ్చాయి. సీరియస్‌గా ఉందని కొందరు.. ఇంకేదో అయిందని మరికొందరు పుకార్లు సృష్టించారు. అయినా కూడా ఇప్పటి వరకు రాజకుటుంబం ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తాజాగా రాజకుటుంబం నుంచి కేట్ మిడిల్టన్‌కు సంబంధించిన ఫొటోను విడుదల చేసింది. అయినా దీనిపైన కూడా నెట్టిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఫొటో ఎడిట్ చేసి విడుదల చేశారంటూ కామెంట్లు చేస్తున్నారు. దీంతో ఆమె ఆరోగ్యం గురించి మరోసారి చర్చ మొదలైంది. కేట్ ఆరోగ్యం గురించి గత కొన్ని రోజులుగా అనేక వదంతులు వినిపించాయి. ఆమె శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో వెల్లడించింది. అప్పటి నుంచి ఆమె బాహ్య ప్రపంచానికి ఎక్కడా కన్పించకపోవడంతో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో ఆమె కోమాలోకి వెళ్లి ఉండొచ్చని ప్రచారం జరిగింది. ఆదివారం బ్రిటన్‌లో మదర్స్ డే పురస్కరించుకుని కెన్సింగ్టన్ ప్యాలెస్ ఓ ఫొటో విడుదల చేసింది. అందులో కేట్ తన ముగ్గురు పిల్లలతో కలిసి కన్పించారు. గత రెండు నెలలుగా మద్దతుగా నిలిచిన వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆ ఫొటోను తన భర్త, ప్రిన్స్ ఆఫ్ వేల్స్ విలియం తీసినట్లు ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.అయితే ఆ ఫొటోపై కొద్ది గంటల్లోనే నెట్టింట చర్చ మొదలైంది. రాజకుటుంబం విడుదల చేసిన ఫొటో ఎడిట్ అయి ఉంటుందని కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు అనుమానం వ్యక్తం చేశాయి. ఫొటోలో కేట్ కుమార్తె ఎడమ చేయి సరైన అలైన్‌మెంట్‌లో లేకపోవడంతో అది నిజమైంది కాకపోవచ్చని అనుమానాలు వ్యక్తం చేసింది. ఇక కేట్ చేతికి ఎంగేజ్‌మెంట్ రింగ్ లేకపోవడం కూడా ఈ అనుమానాలను మరింత బలపరిచాయి. అయితే దీనిపై స్పందించేందుకు కెన్సింగ్టన్ ప్యాలెస్ నిరాకరించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇకపోతే కేట్‌కు శస్త్రచికిత్స జరిగితే మూడ్రోజుల్లోనే తిరిగి కోలుకోవచ్చు. కానీ ఇన్ని రోజుల్లో బాహ్య ప్రపంచానికి కనిపించకుండా ఎందుకుంటారు? అంటే ఏదో జరిగిందని నెటిజన్లు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆమె సమాచారాన్ని గోప్యంగా ఉంచాలనుకుంటున్నట్లు అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఆమె ఇంకా ఏదో పెద్ద రోగంతో బాధపడుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. అసలేం జరిగిందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నెటిజన్లు కోరుతున్నారు.

## పూటిక తీస్తుండగా క్రేను వైరు తెగి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



భీమదేవరపల్లి మార్చి 11 (ప్రజామంటలు) :
జీవనాధారం కోసం, కూలి పనుల నిమిత్తం ముల్కనూర్ కు వచ్చిన ఓ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే పోలీసులు, మృతుని భార్య రమాదేవి కథనం ప్రకారం, రెడ్డి కుమారస్వామి (51), భార్యా పిల్లలతో జీవనోపాధి కొరకై ఐదు సంవత్సరాల క్రితం క్రేన్ సహాయంతో వ్యవసాయ బావుల్లో పూటిక తీస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామం నుండి తల్లి గ్రామమైన ముల్కనూరులో ఉంటూ, కూలి, క్రేను పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని తెలిపారు. గత 8 రోజుల నుండి గ్రామానికి చెందిన మారుపాక రాజమౌళి వ్యవసాయ భూమిలో పుటిక పనులు చేస్తున్నట్లు తెలిపారు. రోజు మాదిరిగానే యధావిధిగా సోమవారం ఉదయం కూలీలు కూన యాదగిరి, అలుగు వెంకటేష్, మారుపాక రమేష్, అలుగు మనమ్మలతో పూటిక తీయుటకు ముందుగా అలుగు వెంకటేష్, మారుపాక రమేష్ లను క్రేన్ సహాయంతో డబ్బలో బావిలోకి దింపి, తరువాత కుమారస్వామి డబ్బాలో ఎక్కి బావిలోకి దింపుతుండగా ప్రమాదవశాత్తు క్రేన్ గేరు వైరు ఊడిపోయి బావిలో ఉన్న బండరాయి మీద పడడంతో తలకు బలమైన దెబ్బలు తగిలి చనిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## పౌరసత్వ సవరణ చట్టం -2019 అమలుకు చర్యలు

### గెజిట్ విడుదల చేసిన కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మార్చ్ 11 (ప్రజా మంటలు):




ఎంతో వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ చట్టం-2019 కు సంబంధించిన విధి విధానాలు, అమలు నిబంధనలను.. నాలుగేళ్ల తర్వాత నేడు ప్రకటించింది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ వీటిని గెజిట్ విడుదల చేసింది. పౌరసత్వ సవరణ చట్టం %--% 2019 కి డిసెంబర్ లోనే రాష్ట్రపతి అనుమతి లభించింది. కేబినెట్ ఆమోదం కూడా వచ్చింది. కానీ.. దీనిపై నిబంధనలు ఇంతవరకూ రాకపోవడంతో ఈ చట్టం అమల్లోకి రాలేదు. తాజాగా ఈ చట్టం విధివిధానాలపై కేంద్రం ప్రకటన చేసింది. లోక్ సభ ఎన్నికలకు మరో నాలుగురోజుల్లో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో.. అంతకంటే ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది. ఇటీవల కేంద్రహెూంమంత్రి అమిత్ షా సైతం దీనిపై మాట్లాడారు. %జూూూ%పై లోక్ సభ ఎన్నికలకు ముందే నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీ నేతల వాగ్దానమేనని షా తెలిపారు. దేశ విభజన తర్వాత పొరుగు దేశంలో వేధింపులకు గురవుతున్న వారికి పౌరసత్వం కల్పిస్తామని వాగ్దానం చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత దానిని నుంచి వెనక్కి తగ్గిందన్నారు. సీఏఏ పేరు చెప్పి ముస్లింలను భయపెడుతున్నారని, నిజానికి దీనివల్ల ఎవరి పౌరసత్వానికీ ఇబ్బంది ఉండదని తెలిపారు., బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ లలో హింసకు గురై భారత్ కు వలసగా వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం ఇచ్చేందుకు తీసుకొచ్చిన చట్టం సీఏఏ అని అమిత్ షా వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లోనే జరుగుతుంది. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని మోదీ.. దీనిపై కీలక ప్రకటన చేస్తారని సమాచారం.

## కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిల్


న్యూఢిల్లీ,మార్చ్11 (ప్రజా మంటలు):




సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ముందు ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా చేయడంతో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. గత నెలలో మరో ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల కమిషనర్ గా రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ వారంలోనే లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15లోపు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది. ఎన్నికల కమిషనర్ల ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. సాధారణంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కమిటీ .. కొత్త ఎన్నికల కమిషనర్లను నియమిస్తోంది. ఈ కమిటీలో ప్రధానితోపాటు లోక్ సభలో ప్రతిపక్ష నేత, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్నారు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ లోక్ సభా పక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి కొత్త కమిషనర్లు ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం తెలుపుతోంది. 2023లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పాటించాలని కోరుతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామకంపై మధ్య ప్రదేశ్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు జయా ఠాకూర్ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారమే ఈ నియామకాలు చేపట్టాలని కోరారు.ఎన్నికల కమిషనర్ల నియామకాలపై 2023 మార్చిలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఈ ప్రక్రియపై పార్లమెంట్ లో చట్టం చేసే వరకు ప్రధాని, లోక్ సభ విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కలిసి సీఈసీ, ఈసీలను ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చింది. 2023 డిసెంబర్ లో ఎన్నికల కమిషనర్ల నియామకాలపై కేంద్ర కొత్తం చట్టం అమల్లోకి తీసుకొచ్చింది. ఈసీల ఎంపిక కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రికి స్థానం కల్పించింది. అయితే ఈ చట్టాన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించాయి. కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఎక్కువగా ఉంటే ఎన్నికల సంఘానికి స్వేచ్ఛ ఉండదని మండిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశాయి. దీనిపై ఏప్రిల్ లో సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

## హుస్సేన్‌సాగర్ అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో


### ప్రజలకు అంకితం కానున్న మరో కొత్త ప్రాజెక్టు



కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేడు సాయంత్రం 5 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ లైట్ అండ్ సౌండ్ షోలో.. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన 'కోహినూర్' వజ్రం గురించిన కథ కూడా ఉంటుంది. తెలంగాణ భూముల్లోనే కోహినూర్ వజ్రం లభించిన సంగతి తెలిసిందే. తెలంగాణ నుంచి మొదలైన కోహినూర్ కథ.. భిన్న సంస్కృతులు, వివిధ ఖండాలను దాటి చేసి ప్రయాణాన్ని వాటర్ స్క్రీన్ పై రంగుల రంగుల లేజర్ వెలుతురులో వివరించనున్నారు. ఈ కథను రాజ్యసభ ఎంపీ, సినీ రచయిత శ్రీ విజయేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో.. ప్రముఖ రచయిత %ూూ% కంచి రాశారు. ప్రముఖ నేపథ్య గాయని (ప్లే బ్యాక్ సింగర్) శ్రీమతి సునీత గాత్రాన్ని అందించగా.. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ సంగీతాన్ని అందించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అక్కడి చారిత్రక ప్రాధాన్యతను వివరిస్తూ.. సౌండ్ అండ్ లైట్ షోస్ ఉన్నాయి. కానీ.. ఓ చెరువు అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి. కోహినూర్ కథతోపాటుగా.. తెలంగాణ కథ, ఇక్కడి సంస్కృతి, దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఈ షోను డిజైన్ చేశారు. ఈ షో పర్యాటకులను అమితంగా ఆకట్టుకోనుంది. దీంతోపాటుగా ఈ లేజర్ షోకు వచ్చే పర్యాటకులకు సరైన సైనేజెస్ (సూచికలు), 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లున్నాయి. ఇందుకోసం అన్ని వసతులతో కూడిన గ్యాలరీని ఏర్పాటుచేశారు. దీన్ని కూడా కేంద్రమంత్రి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొననున్నారు.రొబోటిక్ నాజిల్స్ అండ్ లైటింగ్: వెయ్యికి పైగా రొబోటిక్ నాజిల్స్, %ణవీశ% ప్రొటోకాల్ తో కూడిన అడ్వాన్స్‌డ్ అండర్ వాటర్ లైటింగ్ సిస్టమ్స్ ద్వారా అద్భుతమైన రంగు రంగుల లైట్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. లేజర్ టెక్నాలజీ: ఆకర్షణీయమైన లేజర్ రంగుల కోసం.. మూడు 40%ఔ =+దీ% లేజర్స్ ను ఏర్పాటుచేశారు. గ్యాలరీ, రూఫ్ టాప్ రెస్టారెంట్: 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్ గ్యాలరీ, సంజీవయ్య పార్క్, మల్టీ మీడియా షోను పనోరమిక్ వ్యూ కోసం రూఫ్ టాప్ రెస్టారెంట్ ఏర్పాటుచేశారు.%ఎణ% ప్రొజెక్షన్: ఒక్కొక్కటి 34వేల ల్యుమెన్స్ సామర్థ్యం గల 3 %ఎణ% ప్రొజెక్టర్స్ ద్వారా.. వాటర్ స్క్రీన్ పై స్పష్టమైన, ఆకర్షణీయమైన ప్రొజెక్షన్ ఉండేలా ఏర్పాట్లున్నాయి. బీమ్ మూవింగ్ హెడ్‌లైట్స్ ద్వారా.. విజువల్ ఎఫెక్ట్ అందంగా ఉండనుంది.కథాపరమైన వర్ణణ: కోహినూర్ వజ్రానికి సంబంధించన కథ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు, దేశ స్వాతంత్ర్య సంగ్రామం వంటి ఘట్టాలను సాగర్ అలలపై అందమైన లైటింగ్ ప్రొజెక్షన్ ద్వారా.. పర్యాటకులను ఆకట్టుకునేలా వివరిస్తారు. దీనికితోడు 5.1 డాల్బీ స్టయిల్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ ద్వారా ఆడియో ఎక్స్‌పీరియన్స్ కూడా చాలా స్పష్టంగా ఉండబోతోంది. రికార్డ్-బ్రేకింగ్ వాటర్ ఫౌంటేన్: 260 అడుగుల ఎత్తు, 540ఐ130 డైమెన్షన్ తో దేశంలోనే.. అతిపెద్ద, అతి ఎత్తయిన వాటర్ ఫౌంటేన్.. ఈ ప్రాజెక్టులో వినియోగిస్తున్నాయి.

## డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను అభినందించిన మోడీ

న్యూఢిల్లీ,మార్చ్11(ప్రజా మంటలు):



డీఆర్‌డీవో రూపొందించిన మిషన్ దివ్యాస్త్ర విజయవంతమైంది. మిషన్ దివ్యాస్త్ర పేరుతో అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఏకకాలంలో బహుళ లక్ష్యాలను ఇది ఛేదించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలను ప్రధాని మోడీ 'ఎక్స్' ట్విటర్ వేదికగా అభినందించారు. ఎంఐఆర్‌వీ సాంకేతికతతో అగ్ని-5 క్షిపణి రూపొందించారు. మిషన్ దివ్యాస్త్ర పేరుతో డీఆర్‌డీవో అగ్ని-5 క్షిపణిని ప్రయోగించారు. దేశీయంగానే ఎంఐఆర్‌వీ సాంకేతికతతో ఈ క్షిపణిని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. మల్టీపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికల్ సాంకేతికతతో దేశీయంగా దీనిని అభివృద్ధి చేశారు. ఈ ప్రయోగం విజయవంతంగా సక్సెస్ అయింది. దీంతో డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను అభినందిస్తూ ప్రధాని మోడీ ట్వీట్ చేశారు ఈ ప్రయోగం విజయవంతం కావడంతో చైనాకు భారత్ ఒక బలమైన సందేశాన్ని పంపించింది. ఈ ప్రయోగంతో భారతదేశ రక్షణ సామర్థ్యాల్లో ఈ విజయం గణనీయమైన పురోగతిగా ప్రశంసింపబడుతోంది. అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించి పరీక్షించినందుకు దీనికి దివ్యాస్త్ర అని పేరు పెట్టారు. %వీ×=ఎ% సాంకేతికతతో ఒకే క్షిపణి బహుళ వార్‌హెడ్‌లను మోసుకెళ్లడానికి అనుమతించింది. ఇందులో ప్రతి ఒక్కటి స్వతంత్రంగా వివిధ శత్రు స్థానాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది భారతదేశ వ్యూహాత్మక రక్షణ ఆయుధాగారంలో కీలకమైన ఆస్తిగా ఉండనుంది. అంతేకాకుండా %వీ×=ఎ% సాంకేతికతతో కూడిన అగ్ని-5 దేశం యొక్క నిరోధక సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా సంభావ్య ముప్పుల నుంచి మరింత శక్తివంతమైన.. బహుముఖ రక్షణను అందిస్తుంది.

## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు



హైదరాబాద్,మార్చి11 (ప్రజా మంటలు):

ఈసారి సౌదీ అరేబియాలో మార్చి 10వ తేదీన ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనం ఇచ్చింది. దీంతో 11వ తేదీ సోమవారం నుంచి అక్కడ చంద్రుడు దర్శనమివ్వనున్నాడు. భారతదేశం, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాల్లో మరుసటిరోజున చంద్రుడు దర్శనమిస్తాడు. అందుకే సౌదీ తర్వాతి రోజు నుంచి మన దేశంలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మన దేశంలో 12వ తేదీ నుంచి మంగళవారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ముస్లింలు ఈ నెల అంతా ఉపవాసం ఉంటారు. ఇందులో సూర్యోదయానికి ముందు సెహ్రీని, సాయంత్రం ఇఫ్తార్ తింటారు. సెహ్రీ సమయంలో పొరపాటున కూడా ఈ పదార్థాలు తినవద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం.సెహ్రీ సమయంలో మీరు తృణధాన్యాల అల్పాహారం తినకుండా ఉండాలి. శరీరానికి కావాల్సిన దానికంటే చాలా ఎక్కువ షుగర్ ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంది. ఇది మంచిది కాదు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.చికెన్ ఫ్రై, సమోసా, పకోడాలు లేదా చిప్స్ మీకు రుచికరంగా అనిపించవచ్చు, కానీ అవి ఉపవాస సమయంలో మీకు సమస్యగా మారవచ్చు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో సెహ్రీ సమయంలో వీటిని కూడా తినడం మానుకోండి.సెహ్రీ సమయంలో మీరు శీతల పానీయాలు, సోడా వంటి ప్రమాదకరమైన పానీయాలను తీసుకోకూడదు. అవి అధిక చక్కెరను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. అంతేకాకుండా, వీటిని తాగడం ద్వారా రోజంతా ఆకలి, ఇతర కోరికలను ఎదుర్కోవలసి ఉంటుంది.సెహ్రీ సమయంలో పిజ్జా, బర్గర్, చీజ్ మొదలైన కొవ్వు పదార్థాలు కూడా తినకూడదు. ఇది అజీర్ణానికి కారణమవుతుంది. జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది కాబట్టి, మీరు రోజంతా అసౌకర్యంగా ఉండవచ్చు. ఉపవాస సమయంలో భగవంతుడిని ఆరాధించడంలో కూడా ఇది ఆటంకంగా మారుతుంది.మీరు స్పైసీ ఫుడ్‌ను ఎంతగా ఇష్టపడినా, సెహ్రీ సమయంలో అలాంటి ఆహారాన్ని తినడం వల్ల మీ కడుపు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల లైట్ ఫుడ్‌ను తీసుకోవడం మంచిది. సెహ్రీ సమయంలో మీరు కెఫీన్ ఉన్న వస్తువులను కూడా తీసుకోకూడదు. ఇది శరీరంలో నిర్జలీకరణానికి కారణమవుతుంది. మీరు రోజంతా దాహంతో బాధపడవచ్చు. మీరు టీ లేదా కాఫీని ఎక్కువగా తీసుకుంటే అవి మీ శరీరం నుంచి నీటిని పీల్చుకుంటాయి.

## అన్ని రాష్ట్రాల అధికారులతో సీఈసీ భేటీ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష

### ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం!?

న్యూఢిల్లీ,మార్చ్11 (ప్రజా మంటలు):



సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించి పరిస్థితులను అంచనా వేశారు. ఇక ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన ఎన్నికల పరిశీలకులతో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం అయింది. సీఈసీ రాజీవ్‌కుమార్, సీనియర్ ఎన్నికల అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానంపై ఎన్నికల సంఘం పలు సూచనలు చేసింది. ఈ సమావేశంలో మొత్తం 2150 ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం ట్వీట్ చేసింది. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు ఈసీ ట్వీట్ చేసింది. మరోవైపు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పార్టీలు ఎన్నికల యుద్ధంలోకి దిగిపోయాయి. ఆయా పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించేశాయి. బీజేపీ ఇప్పటికే 195 మందితో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. అలాగే కాంగ్రెస్ కూడా 39 మందితో కూడిన ఫస్ట్ జాబితాను రిలీజ్ చేసింది. ఆదివారం తృణమూల్ కాంగ్రెస్ కూడా పబ్లిక్ మీటింగ్‌లో అభ్యర్థులను ప్రకటించి.. ప్రజలకు సీఎం మమత పరిచయం చేశారు. ఇలా ఆయా ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను ప్రకటించి.. ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ప్రధాని మోడీ కూడా దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. ఎన్డీఏ కూటమి 400 సీట్లకు పైగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు ఇండియా కూటమి కూడా అధికారంపై ఆశాభావం వ్యక్తం చేస్తోంది.



## షెహబాజ్ షరీఫ్ కేబినెట్‌లో 19 మందికి చోటు!

కరాచీ,మార్చి11 (ప్రజా మంటలు):

పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తన మంత్రివర్గంలో చేర్చుకోవడానికి 19 మంది పేర్లను అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీకి సిఫార్సు చేశారు. మీడియా నివేదికల ప్రకారం, ఈ పేర్లను అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ఆమోదించినట్లయితే, వారు త్వరలో మంత్రిగా ప్రమాణం చేయవచ్చు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, అధ్యక్షుడు జర్దారీకి పంపిన లేఖలో 19 మంది పేర్లు ఉన్నాయి, ఇందులో 12 మంది జాతీయ అసెంబ్లీ సభ్యులు, ముగ్గురు సెనేటర్లు ఉన్నారు. ఒక రోజు ముందు కేబినెట్‌కు సంబంధించి ప్రధాని షరీఫ్ మారథాన్ సమావేశాన్ని నిర్వహించారు. డాన్ వార్తాపత్రిక కథనం ప్రకారం, పేర్లను ఖరారు చేయడానికి సమావేశం ఆదివారం అర్థరాత్రి వరకు కొనసాగింది. 19 మంది సభ్యులతో కూడిన మంత్రివర్గాన్ని నియమించాల్సిందిగా అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీకి ప్రధాని షెహబాజ్ షరీఫ్ సూచించారు.సోమవారం లేదా మంగళవారం నాటికి కొత్త మంత్రుల జాబితాకు ఆమోదం లభిస్తే, ఈ మంత్రులు తక్షణమే ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రధాన మంత్రి వర్గాలు పేర్కొన్నాయి. మాజీ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, మాజీ ఆర్థిక మంత్రి ఇషాక్ దార్, మాజీ ప్రణాళిక మంత్రి అహ్సాన్ ఇక్బాల్, మాజీ న్యాయ మంత్రి అజం నజీర్ తరార్, పెట్రోలియం శాఖ మాజీ సహాయ మంత్రి ముసాదిక్ మాలిక్ పేర్లు జాబితాలో ఉన్నాయి. ఇస్తేకామ్-ఎ-పాకిస్థాన్ పార్టీ నాయకుడు అలీమ్ ఖాన్, ముత్తాహిదా క్వామీ మూవ్‌మెంట్-పాకిస్తాన్‌కు చెందిన ఖలీద్ మక్బూల్ సిద్ధిఖీ కూడా మంత్రుల పేర్లలో ఉన్నారు.దీంతో పాటు మంత్రి పదవికి షాజా ఫాతిమా ఖ్వాజా పేరు కూడా ఉంది. కేబినెట్‌లో చేర్చుకోవడానికి సిఫార్సు చేసిన ఏకైక మహిళ ఫాతిమా. పాకిస్థాన్ 24వ ప్రధానిగా పాకిస్థాన్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ మార్చి 4న ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం మంత్రి సీతక్క

భద్రాచలం,మార్చి11 (ప్రజా మంటలు):

భద్రాచలంలో ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, ఆయన కొడుకు, కూతురు ఫాంహౌస్ లు కట్టుకున్నారని విమర్శించారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. అదేవిధంగా.. భద్రాచలం దేవస్థానంను అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మీరందరూ మంచి మెజారిటీతో బలరాం నాయక్ ను గెలిపించాలని కోరుతున్నట్లు తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎప్పుడు పేదల పక్షం.. పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రతి గారంటీని పేదలకు అందిస్తామని తెలిపారు. గతంలో ఆర్టీసీ రెట్లు పెంచితే.. కాంగ్రెస్ మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని పేర్కొన్నారు. శ్రీరామ చంద్రుడు ఆలయం వద్ద చెబుతున్నాం%ూ% హామీలన్నీ అమలు చేస్తామని మంత్రి సీతక్క చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. సాక్షాత్తు భద్రాద్రి రాముడి సమక్షంలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. మొందికుంట ప్రాజెక్ట్, పాలెం వాగు ప్రాజెక్ట్, పగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు.. సీతారామ ద్వారా జిల్లా మొత్తం నీళ్ళు ఇచ్చే ప్రక్రియ చేపడుతామన్నారు. అంతేకాకుండా.. కరకట్టను పూర్తి చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన అప్పులున్నప్పటికి అన్నింటినీ నెరవేరుసామని హామీ ఇస్తామని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య ఇచ్చిన విధంగా భట్టి ఇవ్వాలని కోరుతున్నాం.. మీ ముందు శభాష్ అనిపించుకుంటాం.. తప్ప ఛీ ఛీ అనిపించు కోమన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం అయిన ఇళ్ల పథకం అమలు అవుతుందని తెలిపారు. రాముల వారికి ఇస్తానన్న వంద కోట్లు కూడా ఇవ్వకుండ కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. ఇది చేతల ప్రభుత్వం.. గతంలో పింక్ షర్ట్ లు తీసుకున్న వారికే పథకాలు వచ్చాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఏ పథకం అలా ఉండదని మంత్రి పొంగులేటి తెలిపారు.

## ఢిల్లీ-గురుగ్రామ్ మార్గంలో ట్రాఫిక్ సులభతరం

### ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన మోడీ

న్యూఢిల్లీ,మార్చ్11 (ప్రజా మంటలు):



ఢిల్లీ-గురుగ్రామ్ మార్గంలో ట్రాఫిక్‌ను సులభతరం చేసే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ( ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఢిల్లీ-గురుగ్రామ్ ప్రయాణం ఇకపై సులభతరం కానుంది. ఈ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను స్తంభాలపై నిర్మించారు. మొత్తం 18 కి.మీల పొడవునా ఉన్న ఈ మార్గంలో అనేక అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లు ఉన్నాయి. మొత్తం ఎనిమిది లైన్లతో ఈ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించారు. ఈ రూటు ఐజీఐ విమానాశ్రయం, గురుగ్రామ్ బైపాస్‌లను కనెక్టివిటీ చేయనుంది.భారతదేశంలోనే మొట్ట మొదటి 8 లైన్ల ఎక్స్‌ప్రెస్‌వే కావడం దీనికే సొంతం. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో దీన్ని నిర్మించారు. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి రైల్వే ఓవర్‌బ్రిడ్జ్ వరకు 10.2 కిలోమీటర్ల దూరం. మరియు బసాయి %=ూదీ% నుంచి ఖేర్కి దౌలా క్లోవర్‌లీఫ్ ఇంటర్‌ఛేంజ్ వరకు 8.7 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది.

**ముఖ్యాంశాలు ఇవే..**

1. భారతదేశంలోనే ప్రీమియర్ ఎలివేటెడ్ అర్బన్ ఎక్స్‌ప్రెస్ వే కావడం విశేషం. ఎనిమిది లేన్‌లతో సింగిల్ పిల్లర్ ఫ్లైఓవర్‌ను కలిగి ఉంది. దీన్ని సుమారు రూ. 9 వేల కోట్లతో నిర్మించారు.
2. హర్యానాలో 19 కిలోమీటర్లు.. ఢిల్లీలో 10 కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో శివ్-మూర్తి నుంచి ప్రారంభమై ఖేర్కి దౌలా టోల్ ప్లాజా దగ్గర ముగుస్తుంది.
3. టన్నెల్‌లు మరియు అండర్‌పాస్‌లు, అట్-గ్రేడ్ రోడ్ సెక్షన్, ఎలివేటెడ్ ఫ్లైఓవర్ మరియు ఫ్లైఓవర్ కాన్ఫిగరేషన్‌పైన ఉన్న ఫ్లైఓవర్‌తో సహా నాలుగు బహుళ-స్థాయి ఇంటర్‌ఛేంజ్‌లను కలిగి ఉంది.
4. ఒకే పిల్లర్‌పై ఎనిమిది లేన్లలో 9-కిలోమీటర్ల పొడవు.. 34 మీటర్ల వెడల్పు గల ఎలివేటెడ్ రహదారి ద్వారా ప్రత్యేకించబడింది,. ఇది దేశంలోనే మొట్టమొదటి ఇంజనీరింగ్ అద్భుతం.
5. ద్వారకా సెక్టార్ 25లో రాబోయే ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (%××జజ%)కి నేరుగా యాక్సెస్ అందించడం మరియు లోతులేని సొరంగం ద్వారా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రత్యామ్నాయ మార్గంగా సేవలు అందించబడుతుంది.
6. సమర్థవంతమైన రవాణా వ్యవస్థ (%×ూ%)తో పాటు అధునాతన భద్రతా యంత్రాంగాలు మరియు పూర్తి ఆటోమేటెడ్ టోల్ సేకరణ వ్యవస్థను కలిగి ఉంటుంది.
7. నిర్మాణం నాలుగు దశలుగా నిర్వహించబడింది. మహిపాల్‌పూర్‌లోని శివమూర్తి నుంచి బిజ్వాసన్ వరకు. బిజ్వాసన్ %=ూదీ% నుంచి గురుగ్రామ్‌లోని ఢిల్లీ-హర్యానా సరిహద్దు వరకు. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి %=ూదీ% వరకు. బసాయి %=ూదీ% నుంచి ఖేర్కి దౌలా క్లోవర్‌లీఫ్ ఇంటర్‌చేంజ్ వరకు విస్తరించి ఉంది.
8. మొత్తం ఈ నిర్మాణానికి 2 లక్షల %మీ% ఉక్కు, 20 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు వినియోగించారు.

2019. మార్చి 9వ తేదీన ఆనాటి కేంద్ర మంత్రులు సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, నితిన్ గడ్కరీలు శంకుస్థాపన చేశారు. మొత్తానికి ఐదేళ్ల తర్వాత ఈఅర్బన్ రహదారి అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా చాలా సమయం ఆదా అవుతుంది. ఈ కార్యక్రమంలో హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర మంత్రి గడ్కరీ పాల్గొన్నారు.

# అధికారమే అన్ని పార్టీల లక్ష్యం !



దేశంలో రాజకీయాల తీరు మారుతోంది. అధికారమే లక్ష్యంగా ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా తమకు ఎక్కడ అనుకూలమో అక్కడ చేరుతున్నారు. అధికారమే పరమావధిగా నేతలు పావులు కదుపుతున్నారు. తెలంగ్భాణలె ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా అధకార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఓటమి చెందిన లేకుంటా ఇంతకాలం రాజకీయంగా అవకాశం కోల్పోయిన వారంతా బిజెపిలో చేరుతు న్నారు. ఎపిలో బిజెపితో పొత్తుకోసం వెంటపర్లాడిన టిడిపి-జనసేన కూటమి ఎట్టకేలకు ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామ్యం అయ్యింది. మొత్తంగా రాజీయ నాయకులు గెలుపు ఎలా అన్న సూత్రం ఆధారంగా తమ రాజకీయాలను నెరపుతు న్నారు. అయితే ప్రజలు సచ్ఛీల రాజకీయాలను కోరుకుం టున్నారు. బతకాడానికి అవకాశాలు కలిగేలా పాలన చేసే నేతలు రావాలని ఆశిస్తున్నారు. ప్రజలకు కావాల్సింది సమస్యలను పరిష్కరించడం.. శాంతిభద్రతలను పరిరక్షిం చడం.. అవినీతికి దూరంగా ఉండడం ముఖ్యం. ప్రజలు విజ్ఞులు. రాజకీయ నేతలను మించి ఆలోచన చేయగలరు. రాజకీయ నేతలు అదేపనిగా తాయిలాలు ఎందుకు ఇస్తు న్నారో తెలుసుకోగలరు. చిత్తశుద్ధితో పనిచేస్తున్నారా లేదా తెలుసుకోగలరు. అందుకే ఎప్పుడైనా ఫలితాలు ప్రజల విజ్ఞతకు దర్పణంగా చూడాలి. వారు విచక్షణతో వేసిన ఓటుగా భావించాలి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా అన్నాహజారే స్ఫూర్తితో అవినీతికి వ్యతిరేకంగానే రాజకీయాల్లోకి వచ్చారు. ఢిల్లీలో కొత్తగా ప్రయోగాలు చేయడానికి ఏమీ లేకున్నా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాని ప్రభావం పంజాబ్‌పై పడింది. సాగుచట్టాలపై మొండి వైఖరి కారణంగా పంజాబ్‌లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందనే చెప్పాలి. అయితే పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ఆదాయాన్ని పాలకులు సంక్షే మం పేరిట అప్పనంగా నగదుబదిలీలు, ఉచిత పంపిణీ పథకాలతో ప్రజలను ఓట్ల యంత్రాలుగా మారుస్తున్నారు. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ ముందంజలో ఉంది. తాత్కాలికంగా ఇది మంచి ఫలితమే ఇచ్చినా అభివృద్ధికి నిరోధకంగా తయారవుతుందని గుర్తిం చాలి. ఇకపోతే యూపిలో యోగి ఆదిత్యనాథ్ రాకుముందు ఉన్న యూపికి..నేటి యూపికి భారీ తేడాను గమనించ వచ్చు. ఎస్పీ కాలంలో అక్కడ గూండారాజ్యం కొనసాగింది. ములాయం సిఎంగా ఉన్నప్పుడు, అఖిలేశ్ యాదవ్ సిఎం అయిన తరవాత కూడా ఇదే కొనసాగింది. గుండాలు తమ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాన్ని ఏలారు. యూపిలో పాలనపై దృష్టి పెట్టిన యోగి గూండాలను నిర్దాక్షిణ్యంగా అణచి వేశారు. అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే విధంగా పాలనను తీర్చి దిద్దారు. రేపులు, దందాలు చేసే వారిని అణచివేశా రు. ఈ క్రమంలోనే ప్రజలు మరోమారు యోగికి పట్టం కట్టారని తెలుసుకోవాలి. ప్రజల పాలనను మరచి ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ లాంటి వారిపై ఆధారపడి గెలుపు ఎలా అనే సూత్రాన్ని పాటించాలనుకునే వారికి ప్రజలు ఎప్పటి కప్పుడు బుద్ధ ఇచెబుతూనే ఉన్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది ఇది కాదు. వారికి ప్రశాంత జీవనం, బతక డానికి అవకాశాలు కావాలి. ప్రజలను ప్రేమతో,పనులతో గెలవాల్సిన పాలకులు ఎదుటి వారిని శత్రువులుగా చూస్తున్నారు. సవాళ్లు విసురుతున్నారు. అభివృద్ధి, పాలన తదితర అంశాలనే ప్రధానంగా దృష్టి సారిస్తే ప్రలజు తప్పకుండా ఆదరిస్తారు. అయినా కాంగ్రెస్ తన రాజకీయాల తీరును మార్చుకోవడం లేదు,. అధికార బిజెపి తప్పులను ఎత్తిచూపి తాము ఎలా ముందుకు పోవాలను కుంటున్నామో..ప్రత్యామ్నాయం ఎందుకో చెప్పడం లేదు. కొడుకు, కూతురు మాత్రమే కాంగ్రెస్ అన్న విధానంలో ఉన్న సోనియా తీరు ప్రజలకు రుచించలేదు. అందుకే వారు ఎక్కడ ప్రచారం చేసినా కాంగ్రెస్ ఓటమి పొందుతోంది. ఇండియా కూటమి కూడా బలంగా అడుగులు వేయడం లేదు. బెంగాల్లో తృణమూల్ ఒంటరి పోరాటం చేస్తామని ప్రకటించింది. ఇది కాంగ్రెస్‌పై నమ్మకం లేకనే అని తెలుసుకోవాలి.ప్రతిఎన్నికల్లో గెలుపోటములు సమజమే అయినా గెలిచిన వారి ప్రత్యేకతను మాత్రమే చర్చించాలి. ఇదే క్రమంలో జాతీయ కాంగ్రెస్ తిరుగులేని పతనాన్ని లిఖించు కుంది. తాజా ఎన్నికల ఫలితాలతో దేశంలోనే కాంగ్రెస్ ఒక అప్రధాన రాజకీయ శక్తిగా మిగిలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు చేస్తున్న ప్రయత్నా లు ఫలించడంలేదు. ఇండియా కూటమి పెట్టినా పెద్దగా ముందుకు కదలడం లేదు. ఇందుకు కారణాలను వారే విమర్శ చేసుకోవాలి. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పునరుజ్జీవానికి ఎంతగా ప్రయత్నం చేసినా ప్రజలను ఆకట్టుకోలేక పోయారు. అంటే ప్రజలు నమ్మగలిగేలా వారి ప్రయత్నాలు లేవనే చెప్పాలి. పదేళ్ల యూపిఎ పాలనలో మన్మోహన్‌ను కీలుబొమ్మ ప్రధానిగా పెట్టుకున్న సోనియా,రాహుల్‌లు అవినీతిలో మునిగి తేలారు. గత పదేళ్ల యూపిఎ పాలనతో పోలిస్తే మోడీ పదేళ్ల పాలన వెయ్యి రెట్లు మెరుగన్న భావనలో ప్రజలు ఉన్నారు. గతంలో తమ పాలనలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమయింది. తత్ఫలితంగానే అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకోలేకపోయింది. అందుకే ప్రస్తుత నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ జాతీయ రాజకీయాలలో ప్రధాన శక్తి కావడం అసంభవమనే చెప్పాలి. ప్రజలతో మమేకం కావడం ద్వారా వారి మనసులను గెలుచునే రాజకీయాలు చేయాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. ప్రజలను నమ్మించేలా కార్యక్రమాలు ఉండాలి. కార్యాచరణ ఉండాలి. అప్పుడే విజయానికి చేరువ అవుతారు.

# దిశశ్చ నారాయణః

తిరుమల,మార్చి11 **ప్రజా మంటలు** : దిక్కులకు మనం తూర్పు, పశ్చిమం అని ఇలా దిక్కులు పెట్టు కున్నాం. మనకు కనిపించిన వాటిలో సూర్యుడు ఎప్పటికీ ఉండువాడు కనక ఆ సూర్యుడు ఎక్కడ కన పడితే అది తూర్పు అని ఇలా దిక్కులు ఏర్పాటు చేసు కున్నాం. ఆ దిక్కులను బట్టి ప్రతి దిక్కులు ఆగ్నేయం, ఈశాన్యం అని ఇలా పెట్టుకున్నాం. మరి ఈ అనంత మైన విశ్వంలో సూర్యుడి కంటే పెద్ద నక్షత్రాలు ఎన్నో ఉన్నాయి. ఒక వేల మనం సౌరమండలాన్ని దాటి బయటికి వెళ్తే మనం దిక్కులు ఎట్లా చెప్పగలం ? దిక్కులనేవి ఒకేలా ఉండవు. అందుకే మన పూర్వులు చాలా అందంగా చెబుతారు. ఇప్పుడు మనం చూసే తిరుమలని ఉత్తర తిరుమల అని అంటారు. మరి దక్షిణ తిరుమల అని కూడా ఒకటి ఉంది. ఆండాళ్ తల్లి తను వెయ్యి గంగాలాల్లో పాయసం పెడతానని మొక్కుబడి చేసింది, ఆయన పేరు సుందరభాహు స్వామి. ఆ ఉందరభాహు స్వామి ఉండే ప్రదేశాన్ని దక్షిణ తిరుమల అని అంటారు. ఉత్తర దక్షిణాలు ఎవరిని బట్టి నిర్ణయం చేసారు అంటే, ఈ సూర్యుడిని బట్టి చేయలేదు. భగవంతుడిని బట్టి నిర్ణయం చేసారు. ఈ భూమిపై మొదటగా కనిపించిన భగవంతుడు 'శ్రీరంగ నాథుడు', ఆయనను బట్టి చెప్పారు. మొదట శ్రీరామ చంద్రుడి ఇలవేల్పు అతడు. తరువాత ఉభయ కావేరీ మధ్యన చేరి ఉన్నాడు. సూర్యుడికి కూడా కాంతినిచ్చేవాడు ఆ భగవంతుడే కదా. భగవద్గీతలో భగవంతుడు ఇదే చెప్పాడు. ఉపనిషత్ కూడా ఈ విషయమే చెబుతుంది. నతత్ర సూర్యో భాతి నచంద్ర తారకంనేమా విద్యుతో భాతి కుతోయమగ్నిఃతమేవ భాంతమనుభాసితర్వం తస్య భాస సర్వమిదం విభాసి ఈ కాంతి నిచ్చే గోళాలు ఏవీ సహజంగా కాంతి నివ్వడంలేదు. వెనకాతల ఆయన లేకుంటే ఆ కనిపించే సూర్య గోళం కూడా మూలన పడి ఉండాల్సిందే. అందుకే మనకు శ్రీరంగనాథుడు ఎక్కడ ఉంటే సూర్యు డు ఉన్నట్టు లెక్క. దాన్ని బట్టి దిక్కులు. శ్రీరంగం మధ్యలో ఉంది ఇటు వెంకటేశుడు ఉన్నాడు, అటు సుందరబాహు స్వామి ఉన్నాడు. అందుకే వెంకటేశుడు ఉన్న ప్రాంతాన్ని ఉత్తర తిరుపతి అని, సుందరబాహు స్వామి ఉన్న ప్రదేశాన్ని దక్షిణ తిరుపతి అని అంటారు.

## వివేకా హత్య కేసులో కీలక పరిణామం

### దేవిరెడ్డికి షరతులతో బెయిల్ మంజూరు

హైదరాబాద్,మార్చి11 **ప్రజామంటలు** :మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కీలక నిందితుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డికి బెయిల్ మంజూరు అయ్యింది. దేవిరెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల పూచీకత్తు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. ప్రతి సోమవారం సీబీఐ పోలీస్ స్టేషన్ ముందు హాజరుకావాలని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రవేశించొద్దని హైకోర్టు షరతు విధించింది. వీటితో పాటు దేవిరెడ్డి పాస్ పోర్ట్‌ను సరెండర్ చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది.

## సిరిసిల్ల కార్మికుల ఆందోళన

రాజన్న సిరిసిల్ల,మార్చి11 **ప్రజామంటలు** : కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై చేనేత కార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. తాజాగా బతుకమ్మ చీరలఆర్డర్లు, పెండింగ్ బకాయిలు రూ.200 కోట్లు వెంటనే విడుదల చేసి.. మరమగ్గాల కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ.. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. కాంగ్రెస్ సర్కారు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకుండా నేతన్నల పొట్టగొడుతున్నదని మండిపడ్డారు. నిధులు విడుదల చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆందోళన కారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# రాజకీయాల్లో రాటుదేలలేకపోతున్న కాంగ్రెస్

## స్వయంకృత రాజకీయాలతో పార్టీ వీడుతున్న నేతలు - వంశపారంపర్య నాయకత్వంపై ప్రజల్లో అసహనం

న్యూఢిల్లీ,మార్చి11 **ప్రజా మంటలు** :

వరుస పరాజయాలు,పరాభవాలు ఎదురవుతున్నా కాంగ్రెస్‌లో ఆత్మవిమర్శ కానరావడం లేదు. పటిష్టమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలన్న ఆలోచనచేయడం లేదు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకునే చర్యలపై దృష్టి పెట్టడం లేదు. వందిమాగధ పొగడ్తలకు అలవాటు పడ్డ ప్రాణాలు నిజాలు గ్రహించడం లేదు. 2019 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ అవమానకరమైన పరాజయం మూట గట్టుకున్న అనంతరం కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ రాజీనామా చేయడం ద్వారా తానో అసమర్థ నేతగా నిరూపించుకున్నారు. పార్టీ సారథ్యాన్ని తల్లి సోనియా గాంధీ చేపట్టాక కూడా మార్పు రాలేదు. ఆమె సారథ్యం తాత్కాలికమే అని వారే చెప్పుకున్నారు. తరవాత కాంగరెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే వచ్చారు. ఆయన కూడా ఉత్సవ విగ్రహంగా మారారు. ఈలోగా కాంగ్రెస్ వృద్ధులు అనేకులు పార్టీని వీడం ద్వారా నాయకత్వంపై ఒత్తిడి పెంచారు. ఇప్పటికీ సోనియా కుటుంబ నియంత్రణ లోనే కాంగ్రెస్ కొనసాగుతోంది. ఇది కాంగ్రెస్‌కు ఎటువంటి మేలు చేసిందని గమనిస్తే..వరుస పరాజయాలే నిదర్శనంగా చూడడాలి. 2019 తరవాత కాంగ్రెస్ బలోపేతానికి వచ్చిన అవకాశాలను చేజార్చుకుంది. కాంగ్రెస్ విధానాలు కావచ్చు..మోడీ ఎత్తులు కావచ్చు..కాంగ్రెస్ కూరుకుపోయిన బురద నుంచి బయటకు రాలేక.. స్నేహహస్తం చాచలేక చస్తోంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని కాంగ్రెస్ జారవిడుచుకుంటోంది. మరి ఇప్పుడేం చేద్దామన్న ఆలోచన కూడా చేయలేకపోతోంది. ఇండియా కూటమి కూడా బలోపేతంగా లఏదు. కాంగ్రెస్ నాయకత్వంలో పనిచేయడం చాలాపార్టీలకు రుచించడం లేదు. నాయకుడిగా రాహుల్ విఫలమయ్యారు. ప్రియాంక విఫలం అయ్యింది. అయినా ఇంకా ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. పార్టీ శ్రేయస్సు కోసం, పార్టీ భవిష్యత్తు కోసం సోనియా కుటుంబం నిజాయితీగా పార్టీనాయకత్వం నుంచి నిష్క్రమించడం ద్వారా కొత్త రక్తాన్ని ఎక్కించాలి. రాష్ట్రాల్లోను, జాతీయ రాజకీయాలలోనూ కాంగ్రెస్‌ను ఒక ప్రధానశక్తిగా నిలపగల శక్తి సామర్థ్యాలు తమకు లేవని రాహుల్, ప్రియాంకలు తమకుతామే నిరూపించుకున్నారు. వరుసగా




వచ్చిన ఎన్నికల్లో ఎక్కడా నాయకత్వ లక్షణాలను వీరు ప్రదర్శించలేక పోయారు. వంశపారంపర్యంగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని నేతలుగా ఎదగలేదు. మరో ముఖ్య విషయమేమిటంటే కాంగ్రెస్ నాయకత్వం వంశపారంపర్యమన్న విమర్శలతో ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడంలో నరేంద్ర మోదీ విజయవంతమవుతున్నారు. గత కాంగ్రెస్ వైఫల్యాలపైనే చర్చలు జరిగేలా చేయడం ద్వారా మోదీ తన ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల దృష్టికి వెళ్లకుండా చేసుకుం టున్నారు. ఇందిరాగాంధీ, అత్యవసర పరిస్థితి గురించిన ప్రస్తావనలతో తిప్పి కొడుతున్నారు. చైనాకు అరుణాచల్ భూమిని కోల్పోవడం ,కర్తార్‌పూర్ సాహిబ్‌ను నెహ్రూ కారణంగానే కోల్పోయామని మోడీ అంటారు. అలాగే కాశ్మీర్ చిచ్చుకు కూడా నెహ్రూ కారణమని విమ్మలు సంధిస్తున్నారు. ఇవన్నీ కూడా నిజాలే. ఇవన్నీ కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు చుట్టుకునేలా చేస్తున్నారు. వీటిని సమర్థంగా తిప్పికొట్టగల శక్తి రాహుల్ లేదా ప్రియాంకలకు లేదు. అందుకే వారి నాయకత్వ వైఫల్యం బయటపడుతూనే ఉంది. కాంగ్రెస్‌లో బలమైన నేతలు వెళ్లిపోతున్నా ఆపలేకపోతున్నారు. ప్రభుత్వాలు కూలుతున్నా చేష్టలుడిగి చూస్తున్నారు. అన్నింటికి మించి ప్రజలతో కలసి సాగలేక పోతున్నారు. రాష్ట్రాల్లో బలమైన నేతలను నాయకులుగా ప్రోత్సహించడం లేదు. ఈ కారణంగా రాష్ట్రాల్లో కూడా బలమైన పునాదులు లేకుండా పోతున్నాయి. వారసత్వంగా నాయకత్వం లభించడం సమస్యను మరింత సంక్లిష్టం చేస్తోంది. తన తండ్రి, నానమ్మ, ముత్తాత గురించి పదేపదే ప్రస్తావించడం తప్ప మరో విషయం రాహుల్‌కు తెలియడం లేదు. దేశ రాజకీయాలపై అవగాహన లేకుండా పోయింది. వర్తమాన రాజకీయాలకు అనుగుణంగా తన నాయకత్వాన్ని నిరూపించుకోలేక పోతున్నారు. అందుకే వారు విజయం కాలేరని రుజువయ్యింది. ప్రజలు కూడా వారి గురించి పట్టించుకోవడం మానేశారు. దీంతో కాంగ్రెస్ తన గొయ్యిని తానే తవ్వుకుంటూ పోతోంది.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ దంపతులు**

**మంత్రులు భట్టి, ఉత్తమ్ తదితరుల రాక**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**తీర్థప్రసాదాలు ఇచ్చి, ఆశీర్వాదం చేసిన పండితులు**

యాదగిరిగుట్ట, మార్చి 11 **ప్రజామంటలు** :

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు పూజల్లో పాల్గొన్నారు. తొలిసారిగా సీఎం హోదాలో యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పూజలో పాల్గొన్న రేవంత్ రెడ్డి సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల వేదాశీర్వచాలు తీసుకున్నారు. వారికి వేద పండితులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన తొలి రోజు వేడుకలో సీఎం రేవత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ పూజల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరి గుట్టకు వస్తున్న వేళ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాసేపు తోపులాట జరిగింది. కొందరు కాంగ్రెస్ నేతలను గుడి వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడం చర్చనీయాంశ మైంది. పోలీసుల తీరుకు నిరసనగా వారంతా ధర్నా చేపట్టా రు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి సర్దిచెప్పడంతో వారంతా శాంతించి ఆందోళన విరమించారు. ఇకపోతే యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి బ్రహ్మోత్సవాలు కావడంతో ఆ పార్టీ నాయకులు కూడా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తీవాచనం, అంకురారోపణం, విశ్వక్సేనారాధన, రక్షాబంధనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ తో పాటు సీనియర్ మంత్రులు వేడుకల్లో పాల్గొని భద్రాచలం వెళ్లారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో కొండపైన దేవస్థానం అధికారులు ఆంక్షలు విధించారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు దర్శనాలను నిలిపివేసారు. కొండపైకి వచ్చే భక్తుల వాహనాలను అనుమతించలేదని స్పష్టం చేశారు. సీఎం, మంత్రుల పర్యటన తర్వాత యధావిధిగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 11 రోజులపాటు జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు 21న జరిగే శృంగార డోలోత్సవంతో ముగియనున్నాయి. ప్రధాన ఆలయ ఉద్ఘాతన తర్వాత రెండోసారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర మాడ వీధుల్లో స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు స్వామి వారికి నిత్య మొక్కు, కళ్యాణాలు, సుదర్శన నారసింహ హవన పూజలను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు చెప్పారు.స్వామివారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. పదివేల మంది కూర్చునేలా ప్రత్యేక కళ్యాణ మండపాన్ని ఆలయ అధికారులు సిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 17న స్వామివారి ఎదుర్కోలు, 18న తిరు కళ్యాణ మహోత్సవం, 19న స్వామి వారి దివ్య విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. 13 నుంచి స్వామి వారి అలంకార సేవలు కొనసాగనున్నాయి. ఈనెల 15 నుంచి సంగీత సాహిత్య మహాసభలు జరగ నున్నాయి. బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు ఆర్జిత సేవలైన నిత్య, శాశ్వత మొక్కు కళ్యాణాలు, సుదర్శన నారసింహ హోమం, బ్రహ్మోత్సవం వంటి పూజలను తాత్కాలికంగా రద్దు చేశారు.





# వేడెక్కిన తెలంగాణ రాజకీయం

## నేడు మూడు పార్టీల ప్రచారహోరు - కరీంనగర్‌లో కెసిఆర్ కదనభేరీ

## పరేడ్‌గ్రౌండ్స్‌లో కాంగ్రెస్ నారీశక్తి- ఎల్బీ స్టేడియంలోఓ అమిత్‌షా సమావేశం

హైదరాబాద్, మార్చి 11 **ప్రజామంటలు** :

తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్÷-లోకి చేరికలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్, బిజెపిల్లోకి చేరికలు ఊపందుకున్నాయి. తాజా రాజకీయాలాతో బిఆర్ఎస్ దిక్కుతోచని స్థితికి వెళ్లింది. అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నుంచి నేతలంతా వెళ్లిపోతున్నారు. మరోవైపు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ సభలతో రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. 12వ తేదీ ఈ మూడు పార్టీలు ముఖ్య కార్యక్రమాలను ప్రకటించాయి. తెలంగాణ పాలిటిక్స్‌లో 12వ తేదీ బిగ్ డే కానుంది. మార్చి 12 తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఒకేరోజు రంగంలోకి అమిత్ షా, రేవంత్ రెడ్డి , కేసీఆర్ దిగనున్నారు. మంగళవారం కాంగ్రెస్ , బీజేపీ , బీఆర్ఎస్ పోటా పోటీ సభలు నిర్వహించారు. షెడ్యూల్‌కు ముందే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పార్టీలు పూరిస్తున్నాయి. అభివృద్ధి పనుల ప్రారంభం, శంకు స్థాపనలతో సీఎం రేవంత్ స్పీడ్ పెంచారు. రేపు పరేడ్ గ్రౌండ్‌లో రేవంత్ మహిళాశక్తి సభ.. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముందే పథకాలను రేవంత్ ప్రారంభించేస్తున్నారు. అలాగే కరీంనగర్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కదన భేరి బహిరంగ సభ నిర్వహించనున్నారు. కాళేశ్వరంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేలా కేసీఆర్ ప్రసంగించనున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు ప్రధాన పార్టీల సభలతో ఆసక్తిగా తెలంగాణ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# వర్షకొండ గ్రామంలో గ్రామసభ

ఇబ్రహీంపట్నం మార్చ్ 11 (ప్రజామంటలు):



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన ఇంచార్జ్ ఆఫీసర్ ఎమ్మార్వో ప్రసాద్. గ్రామ పంచాయితీ కార్యదర్శి రాకేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు పలు అంశాలపై చర్చించి మార్కెట్ యార్డు లో డ్రైనేజ్ లైన్ నిర్మాణం కొరకు ఎంపీ నిధుల నుండి వచ్చిన ప్రోస్లింగ్ కు తీర్మానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పొన్నుకంటి చిన్న వెంకటి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బాయిలింగారెడ్డి, నాయకులు దొంతుల తుకారాం, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్లు, వివో ఏలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మిస్టరీ వీడిన హత్య కేసు అనుమానంతో హత్య

రాయికల్ మార్చ్ 11 (ప్రజామంటలు):




రాయికల్ మండలం తాట్లవాయి లో జరిగిన నాగెల్లి సురేష్ హత్య కేసు వీడింది. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలో నాగేల్లి భూమేష్ అనే వ్యక్తి సురేష్ ని చంపుతానని బెదిరించాడని తెలుపగా, అదే సమయానికి భూమేష్ ఊరిలో లేకపోవడంతో అనుమానంతో పోలీసులు రెండు బృందాలుగా గాలించారు. తేదీ 11-03-2024 సోమవారం ఉదయం 6 గంటలకు నిందితుడు ఇంటివద్ద ఉన్నాడని సమాచారాన్ని తెలుసుకొని పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. తన భార్యతో సన్నిహితంగా ఉంటున్నాడనే అనుమానంతో ఈ హత్య చేసినట్లు నిందితుడు తెలిపాడని పోలీసులు తెలిపారు.హత్య చేయడానికి వాడిన కత్తిని, మొబైల్ ని స్వాదీనం చేసుకున్నామని, ముద్దాయిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ప్రెస్ మీట్ లో తెలిపారు పోలీసులు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్ పి రఘు చందర్,జగిత్యాల రూరల్ సి ఐ అరిఫ్ అలీ ఖాన్, రాయికల్ ఎస్ ఐ అజయ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుల అహంకారమా? రెడ్డీల రాజ్యమా?

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అవమానం**

**కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి**

**బిజెపి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్**



భీమదేవరపల్లి మార్చ్ 11 (ప్రజామంటలు):

భారత రాజ్యాంగంలో జనమంతా ఒక్కటే, జనులంతా సమానమే అన్న పదాన్ని తుంగలో తొక్కడానికి దొరల పాలన, రెడ్డిల పాలన చూస్తున్నాయని బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి సీఎం కెసిఆర్, కొప్పుల ఈశ్వర్ ను ఓ వేదిక పైన పక్కకు నెట్టేస్తే, నేటి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్కను కింద కూర్చోబెట్టి అవమాన పరిచారని అన్నారు. దీనికి కాంగ్రెస్ నాయకులు ఏం సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు. కేంద్రంలో కుల మతాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పదవులిస్తూ ప్రోత్సహిస్తుంటే తెలంగాణలో మాత్రం కుల అహంకారానికి నాంది పలుకుతుందని దుయ్యబట్టారు.



### మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే

# సమాజంలో గౌరవం దక్కుతుంది

### నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్

భీమదేవరపల్లి మార్చ్ 11 (ప్రజామంటలు):




మండలంలోని ముల్కనూరులో నాబార్డు సహకారంతో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మగ్గం వర్క్ సెంటర్లో 15 రోజులపాటు శిక్షణ తీసుకున్న మహిళలకు నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎస్బిఐ మేనేజర్ నాగరాజు, స్పందన సేవా సొసైటీ సీఈవో అనుమల శోభారాణి చేతుల మీదుగా శిక్షణ పొందిన మహిళలకు గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ%ౕ%. శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, 15 రోజుల శిక్షణను విజయవంతం చేసిన సిబ్బందిని అభినందించారు. మండలములో ఆసక్తిగల మహిళలకు మరో 30 మందికి శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న స్పందన సేవా సొసైటీ సభ్యులను అభినందించారు. శిక్షణ తీసుకున్న మహిళలు బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని వ్యాపారాన్ని ప్రారంభించాలని, ఆన్లైన్ వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఆర్థికంగా మహిళలు ఎదిగినప్పుడే కుటుంబంలో, సమాజంలో మహిళలకు గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు వాణి, సోని కోఆర్డినేటర్ గౌతమి, 30 మంది మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు మానసిక ఒత్తిడికి గురి కావద్దు

### వంగర పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రుబీనా

భీమదేవరపల్లి మార్చ్ 11 (ప్రజామంటలు):




మండలంలోని వంగర గ్రామంలో పీ.వీ.ఆర్.ఆర్ తెలంగాణ గురుకుల బాలికల విద్యాలయంలో వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆందోళన అంశాలపై వంగర పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రుబీనా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ౕ%. బాలికలకు నెలసరి సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరీక్షల సమయంలో ఆందోళనకు గురికాకుండా పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసంతో, ఒత్తిడిని తగ్గించుకొని, ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేఖ, వంగర పిహెచ్ఎస్సి సిబ్బంది కేఎల్ఎన్ స్వామి, అముక్త, సారిక, రజని, మాధవి, నాగమణి, సుధారాణి, గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు

# ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలకు ఈనెల 13 ఇంటర్వ్యూ

జగిత్యాల మార్చ్ 11 (ప్రజామంటలు):

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు 13.03.2024 బుధవారం ఉదయం 10.30 గంటల నుండి మద్యాహ్నం 2:00 గంటల వరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం జగిత్యాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది, అని జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.గూగుల్ పే (గూగుల్ పే ) లో సేల్స్ ఎగ్జిక్యూటివ్ (30) ఖాళీల కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి ఉద్యోగాలకు ఇంటర్, డిగ్రీ, కలిగి ఉన్నవారు అర్హులు.గూగుల్ పే లో కేవలం పురుషులను మాత్రమే తీసుకుంటారు.ఎంపిక కాబడిన అభర్థులు జగిత్యాల, కోరుట్ల , మెట్ పల్లి లలో పనిచేయవలసి ఉంటుంది, వేతనము నెలకు 15,000 రూలు ఇన్సెంటిప్స్ ఇవ్వబడును. అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు తేది: 13.03.2024 నాడు జరిగే జాబ్ మేళాకు హాజరయి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని . బి. సత్యమ్మ జిల్లా ఉపాధికల్పన అధికారి, జగిత్యాల తెలియజేసారు.

# గొల్లపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

### పాల్గొన్న కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి మార్చ్ 11 (ప్రజామంటలు):



ధర్మపురి నియోజకవర్గం రానున్న లోక్ సభ ఎన్నికల్లో నేపథ్యంలో గొల్లపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఈ సందర్భంగ మాట్లాడుతూ .... దేశ రాజకీయాల్లోనే ఒక ప్రభలమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఉంది. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని అరుదైన ఖ్యాతి గౌరవం బీఆర్ఎస్ సొంతం తెలంగాణను దేశంలోనే ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన వ్యక్తి కేసీఆర్ లక్షల ఉన్న కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అబద్దాల తో గద్దెనెక్కింది ఈ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ ప్రజలకు వివరించాలి. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి భాష ప్రవర్తన పద్ధతి ప్రజలు గమనిస్తున్నారు. కెసిఆర్ పాలనలో జీవన్ రెడ్డి ఒక్క సుక్క నీళ్ళు రాలేదు అని మాట్లాడారు. మరి ఇప్పుడు నీళ్ళు ఎందుకు రావడం లేదో చెప్పాలి. కెసిఆర్ రాష్ట్రంలో 46 వేల చెరువులను మరమ్మతులు చేసి నిండు కుండలా నింపినాడు వాగులపై తూములు, చెక్ డ్యాంలు నిర్మించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రివర్స్ పంపింగ్ ద్వారా రైతుకు నీళ్ళు అందించారు.కాంగ్రెస్ పార్టీ వచ్చి మూడు నెలలు గడవకముందే సాగు నీళ్ళు అందక రైతులు గోస పెడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కెసిఆర్ లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేసారని, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రచారం దుష్ప్రచారం చేస్తు మొత్తం కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను నామరూపాలు లేకుండా చేస్తాడని, బాజాప్త గా ముఖ్యమంత్రి హెూదాలో ఉండి అంటున్నారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మారుస్తాడట. తెలంగాణ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న ప్రస్తుత ప్రస్తుత ముఖ్యమంత్రి అని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గౌరవ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మళ్ళీ నన్ను మీకు సేవ చేయడానికి ఎంపీ గా పోటీ చేయాలని అవకాశం ఇచ్చారు. నేను ఎం.ఎల్.ఎ గా, మంత్రిగా ఉన్నప్పుడు కూడా మీ స్వంత కుటుంబ సభ్యుడిలాగానే ఉన్న, సాధ్యమైనంత వరకు ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉన్ననని కార్యకర్తలకు గుర్తుచేశారు. రేపటి రోజున నా విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, పార్టీ చేసిన అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీ గోస్కుల జలందర్, ఎంపీపీ నక్క శంకరయ్య , ఫాక్స్ చైర్మన్ లు డా. రాజ సుమన్ రావు, గందే వెంకటమాధవ్ రావు, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్, పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, ప్రధాన కార్యదర్శి మరాంపెల్లి బాబు, జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు నేరేళ్ల గంగరెడ్డి, రైతు బంధు జిల్లా డైరెక్టర్ అశోక్ రావు, బలభక్తుల కిషన్ , అవారి చందు, సామల వీరస్వామి, ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,మస్కు నారాయణరెడ్డి, లో వివిధ హెూదా ఉన్న నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిర వుడెన్ ప్రతిమల పంపిణీ

సికింద్రాబాద్, మార్చ్ 11 (ప్రజామంటలు):



అయోధ్య శ్రీరామమందిరం పోలిన వుడెన్ ప్రతిమలను ఆదివారం బన్సీలాల్ పేట డివిజన్ దేవి నగర్ ప్రాంత వాసులకు మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ మర్రి శశిధర్ రెడ్డి పంపిణీ చేశారు. 500 ఏండ్ల అయోధ్య రామమందిర కల ప్రధాని మోదీ చొరవతో సాకరమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, స్వామి నాయకుడు, రఘునాథ్ గౌడ్, అడ్వకేట్ ప్రవీణ్, హరినాథ్, స్థానిక నాయకులు గుంటి సత్యనారాయణ, పిట్ల శ్రీనివాస్ పార్శీ పరమేశ్, సగత్ వాళ వంశీ, బొజ్జ నర్సింగ్ రావు, నాగరాజు గుప్తా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఊరూరా అంబేద్కర్ గ్రామ కమిటీల నియామకాలు

భీమదేవరపల్లి మార్చ్ 11 (ప్రజామంటలు):



తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి సిద్ధమై హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కమిటీలు వేస్తూ, అందులో భాగంగా భీమదేవరపల్లి మండల కన్వీనర్లు బోల్లంపల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో కమిటీలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనను ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. ఇందులో భాగంగా సోమవారం చంటయ్యపల్లిలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా అంబాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అందే గణేష్, ఉపాధ్యక్షులు లింగాల సంపత్, సహయకార్యదర్శి అందే రమేష్, కో.ఆర్డినేటర్ గిన్నారపు సంపత్, కోశాధికారి అందే దయాకర్, కార్యదర్శిగా అందే నరేష్, కార్యవర్గ సభ్యులుగా గిన్నారపు పోచయ్య, లింగాల నరేందర్, గిన్నారపు శంకర్, అందె రవీందర్, గిన్నారపు సాయి, చిట్యాల దేవేందర్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో కో .కన్వీనర్ కొమ్ముల రవీందర్, జేరుపోతుల ఐలయ్య, దళిత సంఘాల నాయకులు మాడుగుల సంపత్ కుమార్, తాడూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం

### ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు

### వారి బ్యాచ్ కి గుర్తుగా పాఠశాలకు జాతీయ చిహ్నం

చిగురుమామిడి మార్చి 11 (ప్రజామంటలు):





కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-94వ పదో తరగతి బ్యాచ్ కి చెందిన దాదాపు 70 మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని పరిచాయ కార్యక్రమాలు నిర్వహించారు. చదువుకున్న పాఠశాలకు దాదాపు లక్ష రూపాయలు విలువైన జాతీయ చిహ్నం గద్దెను 93 -94 బ్యాచ్ గుర్తుగా పాఠశాలలో నిర్మించి ప్రస్తుత హెచ్ఎం జయప్రద చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావాలంటే పూర్వ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు అంతకుముందు గ్రామంలో గురువులను డీజే సౌండ్స్ తో ఆటపాటలతో ర్యాలీగా పాఠశాల వద్దకు పూల వర్షంతో తీసుకువచ్చారు మొదటగా పాఠశాలలో ప్రేయర్ నిర్వహించారు అనంతరం చిన్ననాటి క్లాస్ రూమ్ లో చిన్ననాడు చేసిన అల్లరి పనులు, గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు, బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. కేక్ కట్ చేసిన అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు. ఆటపాటలతో రోజంతా సందడిగా గడిపారు. అనంతరం జాతీయ చిహ్నం తయారుచేసిన ఆకుల వెంకటేష్ వారి క్లాస్ మెంట్ ఒకరు కావడం విశేషం వారిని సైతం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రభ, గురువులు రామచంద్రం, శివప్రసాద్, జైసింగ్ నరహరి, చీకోటి రమణయ్య, జగపతిరావు, పూర్వ విద్యార్థులు భీమర లక్ష్మణ్, కాంతల శ్రీనివాస్ రెడ్డి, బోయిని శ్రీనివాస్,కాంతాల తిరుపతిరెడ్డి,ఆకుల వెంకటేష్,కూన సంపత్ కుమార్, హర్షనపల్లి రాజు, వేముల సదానందం, తోట లక్ష్మణ్, ఎండి మక్బుల్ పాషా, గట్టు పరుశరాములు, నరాల రాజయ్య, బొమ్మగాని మధు, సుద్దాల పవన్ కుమార్, చింతపుల పరశురాములు, గట్టు పరశు రాములు, గట్టు మధు, రాజిరెడ్డి, బుచ్చమ్మ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# గాగిరెడ్డిపల్లెలో ఘనంగా శ్రీయాలాల మల్లికార్జున స్వామి జాతర

### పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్న భక్తులు

### ఆకట్టుకున్న మల్లన్న పట్నాలు, ఒగ్గు కథ, ప్రత్యేక బోనాలు

చిగురుమామిడి మార్చి 11 (ప్రజా మంటలు):



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీయాలల మల్లికార్జున స్వామి జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు.మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా ప్రసిద్ధి చెందిన గాగిరెడ్డిపల్లి మల్లికార్జున స్వామికి ఉదయం నుండి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,గొడ్డు గోదా సల్లంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు.ఆలయం ముందు స్వామి వారి కళ్యాణం, మల్లన్న పట్నాలు, ఒగ్గు కళాకారుల ఆట, పాట మాట, స్వామివారికి ప్రత్యేక బోనాలు అందరినీ ఆకట్టుకకొని ఆలోచింపజేశాయి. మల్లికార్జున స్వామి జాతరకు ఆలయాన్ని విద్యుత్ బల్బులు, పూలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు చేన్నవేని అనిల్,ఉపాధ్యక్షులు ముక్కెర కుమారస్వామి, కార్యదర్శి ముక్కెర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, దొంతరవేణి రవీందర్, చెన్నవేని సతీష్, అశోక్, దొంతరవేణి విజయ్, ముక్కెర మల్లేశం, సుధాకర్, ముక్కెర మోహన్ యాదవ్, రాజు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్, దొంతరవేణి వెంకన్న, నరాల రాజయ్య,కలవల సంపత్ రెడ్డి,సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, చేన్నవేణి మల్లయ్య, చేన్నవేని బాలయ్య, చేన్నవేని శ్రీనివాస్, నక్క ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య సమాజ్ లో ఉమెన్స్ డే సెలబ్రేషన్స్

సికింద్రాబాద్ మార్చ్ 11 (ప్రజామంటలు):



సికింద్రాబాద్ సీతాఫల్మండి డివిజన్ మేడిబావి లోని ఆర్య సమాజ్ లో గాయత్రి మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా నిర్వహించిన వివిద పోటీల్లో గెలుపొందిన విజేతలతో పాటు పలు రంగాల్లో రాణించిన మహిళలకు బహుమతులను అందచేసి, సన్మానించారు. కేకును కట్ చేసి, మిఠాయిలను పంచిపెట్టారు. ప్రతినిధులు ఎం.అనసూయదేవి, పి.రామలక్ష్మీ, అంజిబాయి, వినిత, ఎం. సుచరిత, ఎం. శైలజ, కే. విద్యావతి, జీ. మానస, డి. శ్రీవాణి, మైత్రి, గీతా, రాణి, అరుణ పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఉచిత పరీక్ష కిట్స్ పంపిణీ

హుజూరాబాద్ మార్చ్ 11 (ప్రజా మంటలు):




విద్యార్థి దశలో కీలకమైన మలుపు పదో తరగతి. అలాంటి పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో సింగాపూర్ గ్రామ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. సింగాపూర్ గ్రామ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులు చదువులో బాగా మార్కులు రాణించి రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకురావాలని పిల్లలకు తన వంతు సహాయంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తుమ్మనపల్లి పాక్స్ చైర్మన్ సింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కౌరు సుగుణాకర్ రెడ్డి, రజిత పరీక్ష పాడ్లు పెన్నులు అందజేశారు. చదువుకున్న పాఠశాలకు అభివృద్ధి పథంలో నడిపించడానికి తమ వంతు సహాయం ఎల్లపుడు ఉంటుందని తెలియజేశారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకం. ఈ సందర్భంగా ఫోన్లో సుగుణాకర్ రెడ్డి రజిత మాట్లాడుతూ..... విద్యార్థులు పరీక్షా సమయం ఆసన్నమైనదని, భయాందోళనలు వీడి, ధైర్యంగా పరీక్షలకు సన్నిధమై, మంచి ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. పదవ తరగతి జీవితములో పునాదిగా నిలుస్తుందని, ఆందోళనకు గురికాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రణాళికా పద్ధతిగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని, పరీక్షల్లో విజయాన్ని సాధించాలని వారు తెలిపారు. పరీక్షల సమయంలో ఎంతో ఉపయోగపడుతున్నా యంటున్న విద్యార్థులు పాక్స్ చైర్మన్ మాజీ సర్పంచ్ కౌరు సుగుణాకర్ రెడ్డి రజితకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాంప్రసాద్, ఎల్లయ్య,కిషన్ రెడ్డి పవన్, శ్రీనివాస్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగూర్ల జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఇంగే భాస్కర్

ఎల్కతుర్తి మార్చ్ 11 (ప్రజామంటలు):



హనుమకొండ జిల్లా రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. వెంకన్న బర్త్ డే సందర్భంగా ఆయనకు (తెలంగాణ రైతు రక్షణ సమితి) హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ పుష్పగుచ్ఛము అందించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆరెకుల బాంధవుడు అయిన వెంకన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వెంకన్న మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. భాస్కర్ వెంట నాయకులు పేర్వాల లింగమూర్తి, ఎల్కతుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, కొల్లూరి కండే రావు, సిందే శ్రీనివాస్, రాజు, మోటే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ సమీపంలో హెూటల్ కార్మికుని ఆత్మహత్య

ఎల్కతుర్తి మార్చి 11 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆదివారం సాయంత్రం బస్టాండ్ సమీపంలో హెూటల్లో పని చేస్తున్న కార్మికుడు కోటేశ్వర్ పద్మశాలి కుటుంబానికి చెందిన వ్యక్తిగా గుర్తించబడ్డాడు. సుమారుగా 55 సంవత్సరాలు ఇతడు దేవునూర్ గ్రామానికి చెందిన వ్యక్తి హెూటల్ యజమాని ఫిర్యాదు ప్రకారము పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము హాస్పటల్ పంపించారు. ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేసి వివరాలు తెలియపరస్తామని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతుని కొడుకు కూతురు ఇద్దరు హాస్పటల్ వద్దకు చేరుకొని మా నాన్న మా అమ్మ ఇద్దరు విడిపోయి 25 సంవత్సరాలు అవుతుందని ఇప్పటివరకు అతను ఏం చేస్తున్నాడో మాకు ఏం తెలియదని చెప్పారు. మా తండ్రి అయినందున మేము తన కర్మకాండం మేమే చేసుకుంటామని చెప్పి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వాళ్ళ స్వగ్రామం తీసుకువెళ్లడం జరిగినది. ఇతని మృతి పట్ల ఏ అనుమానం లేదని తెలిపారు.

# మండల నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

## కమిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**ఇల్లందకుంట మార్చ్ 10 (ప్రజామంటలు):** ఇల్లందకుంట మండలంలో గత మూడు సంవత్సరాల క్రితం మా నాయి బ్రాహ్మణులకు ఎర్రగుట్టల్లో ప్రభుత్వం స్థలం కేటాయించింది.



ఇంత వరకు మమ్ములను పట్టించుకునే నాథుడే లేడని హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో ఒక ఇల్లందకుంట మండలానికే కమిటీ హాలు లేదని ప్రభుత్వం చొరవ చూపి కమిటీ హాలు నిర్మించడానికి తగిన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షులు కోత్వాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి, మురహరి రాజు, గౌరవ అధ్యక్షులు జంపాల రితేష్, ఉపాధ్యక్షులు మురహరి రమేష్, ప్రచార కార్యదర్శి మురహరి శ్రీనివాస్, కోత్వాల భాస్కర్, మురహారి రాజయ్య, అలాగే నాయి బ్రాహ్మణ యువసేన అధ్యక్షులు మురహారి అనిల్, ప్రధాన కార్యదర్శి విజయగిరి మహేష్, మురహరి నరేందర్, అఖిల్, నాగరాజు, సునీల్, అఖిల్, రాకేష్, నగేష్, అనిల్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# వృక్ష శాస్త్ర విభాగంలో విస్తృత ఉపన్యాసం

**జగిత్యాల మార్చ్ 10 (ప్రజామంటలు):** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విస్తృత ఉపన్యాసంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ మాట్లాడుతూ వృక్ష శాస్త్రంలో వస్తున్నటువంటి మార్పులు పరిశోధనలు నూతన



సాంకేతికతను జోడించి విద్యార్థులు అనువర్తన వృక్ష శాస్త్రానికి సంబంధించిన మెలుకువలు నేర్చుకోవాలని ప్రస్తావించారు. వృక్ష శాస్త్రంలో కణజాల వర్ధనం మరియు జీవ సాంకేతిక శాస్త్రం అనే అంశానికి సంబంధించి స్థానిక సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు అసిస్టెంట్ ప్రొఫెసర్, అస్మా తహసీన్ విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని పెంపొందిస్తూ బోధించారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి చంద్రయ్య మాట్లాడుతూ అను జీవశాస్త్రంలో వచ్చిన నూతన విప్లవం డిఎన్ఎ, ఆర్ఎన్ఏ తో పాటుగా సింథటిక్ మాలిక్యులర్ జీనోము అంశాన్ని ప్రస్తావించారు. వృక్షశాస్త్ర ఆచార్యులు డాక్టర్ పడాల తిరుపతి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొని నూతన విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. విస్తృత ఉపన్యాసము కార్యక్రమం ఏర్పాటు చేసిన వృక్షశాస్త్ర విభాగాన్ని, డాక్టర్ జి. చంద్రయ్య మరియు డాక్టర్ పడాల తిరుపతి లను ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ అభినందించారు.

# బీర్పూర్ మండల బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బిజెపిలో చేరిక

**బీర్పూర్ మార్చ్ 10 (ప్రజామంటలు):** బీర్పూర్ మండల బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన బీర్పూర్ తాజా మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పా-రమేష్, కోమన్ పల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీపతి రమేష్ , మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు జగిశెట్టి శ్రీనివాస్, యువ నాయకులు ఓగుల అజయ్ నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి



రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యా నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణిప్రవీణ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య, నాగవతి రవీందర్, బాణావతి జగన్, గుగులోతు వెంకటేష్, కందుకూరి స్వామి, ముమ్మాడి రాజు, ముమ్మడి శశిధర్, అడిగొప్పుల మహేష్ బాబు, ఆడెపు మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షునికి సన్మానం

**కోరుట్ల మార్చ్ 10 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనాపెల్లి సత్యనారాయణ ట్రస్మా రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు స్థానిక అక్షర హై స్కూల్లో కోరుట్ల ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకముందు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జగిత్యాల జిల్లా ట్రాస్మా కోశాధికారిగా



పట్టణ ట్రస్మా అధ్యక్షునిగా పని చేశానని ఈ అనుభవంతో రాష్ట్ర ట్రస్మా ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోష దాయాకమని దీనికి సహకరించిన నా తోటి కరస్పాండెంట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పదవులు శాశ్వతం కాదని కానీ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని నాకు ఇచ్చిన ఈ భాద్యత ను సక్రమంగా నిర్వర్తించి రాష్ట్ర, జిల్లా మరియు పట్టణ స్థాయిలో ట్రస్మా సంఘ అభివృద్ధికి మరియు పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర స్థాయిలో గళం వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్మా జిల్లా కార్యదర్శి బండి మహాదేవ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చౌకి రమేష్, కూడేల్ రాజేంద్ర ప్రసాద్, దీపక్, భారీ, శంకర్ శర్మ,వెంకట సిద్ధార్థ నాగభూషణం, దామోదర్ మరియు సుకుమారన్ పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల అమల్లో ముందడుగు

## జోగిన్ పల్లి లో గృహజ్యోతి పథకాన్ని ఆరంభించిన కాంగ్రెస్ నాయకులు

## కరెంట్ భారం ఇక చెల్లు - పేదవారి ఇంట ఆనందం హరివిల్లు

**కోరుట్ల మార్చ్ 10 (ప్రజామంటలు):** తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 27వ తేదీన 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకం కు శ్రీకారం చుట్టిన సంగతి అందరికీ తెలిసిందే, ఈ పథకం ప్రయోజనాలు ఈనెల నుంచి



అమల్లోకి వచ్చాయి, గృహ జ్యోతి పథకం కింద మండల వ్యాప్తంగా అర్హులైన విద్యుత్ వినియోదారులకు విద్యుత్ పంపిణీ సంస్థలు జీరో బిల్లులు జారీ చేస్తున్నాయి, మీటర్ రీడింగ్ లో తీసుకున్న సిబ్బంది 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగించిన అర్హులకు గృహజ్యోతి జీరో బిల్లులను అందజేస్తున్నారు, జీరో బిల్లులు అందుకున్న వినియోదారులు ఎలాంటి బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదు, కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలో 200 యూనిట్ల లోపు వినియోగించిన ఓ వినియోదారోడికి బిల్లు రూ. 223 కాగా, ఆ మొత్తం స్థానంలో జీరో బిల్లును జారీ చేశారు బిల్లు చిట్టిలలో గృహజ్యోతి సబ్సిడీ కింద ఆ మొత్తాన్ని మైనస్ చేస్తున్నారు, జీరో బిల్లు జారీ చేసేందుకు, అనంతరం జోగన్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిట్టుకు సహదేవ్ మాట్లాడుతూ. ప్రారంభమైన ఈ ప్రక్రియ మరికొద్ది రోజుల్లోనే మండల వ్యాప్తంగా విస్తరిస్తుందని చెప్పారు, అయితే గృహజ్యోతి స్కీమ్ కింద విద్యుత్ వినియోదారులకు అందిస్తున్న సబ్సిడీ వ్యాయాన్ని కవర్ చేయడానికి డిస్కమ్ లు ప్రతినెల సబ్సిడీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామని ఆయన తెలిపారు, ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రెండో రోజే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచింది, ఇక తాజాగా ఫిబ్రవరి 27న రూ. 500 కే గ్యాస్ సిలిండర్, పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమల్లోకి తీసుకొవచ్చింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు తమకు ఓటు వేశారని, తాము ఇచ్చిన హామీలకు తప్పకుండా నెరవేరుస్తామని ఆయన అన్నారు, విపక్షాలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన తమ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మైపాల్ రెడ్డి, గంగాధర్, హరీష్, ముత్యపు శేఖర్, బోయిని రమేష్, ఇంద్రాల అశోక్, తేలు రాజుకుమార్, తేలు శ్రీను, విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**జగిత్యాల మార్చ్ 10 (ప్రజామంటలు):** మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లు, అల్పాహారం బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ. 10,000 లు. ఇవ్వాలని సమస్యలు పరిష్కరించాలని కోరారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు




మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం ప్రజావాణిలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి అంగన్వాడి సెంటర్లకు ఇచ్చినట్టు ఇవ్వాలని, ప్రమాద బీమా పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రధానంగా నెల నెల వేతనాలు క్రమం తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్షురాలు ముత్యాల గౌరవ, కోశాధికారి వెలమలపల్లి వెంకటాచారి ఉపాధ్యక్షులు సరిత, నర్సవ్వ, ప్రజా సంఘాల నాయకులు గర్వందుల రమేష్, చంద్రయ్య, శేఖర్, రఫీ, వినోద్, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే సమస్యలను పరిశీలించి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల మార్చ్ 11 (ప్రజామంటలు):** ప్రజావాణిలో వచ్చే ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణిలో వచ్చే అర్జీలను సంభందిత అధికారులు పరిశీలించి సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని సూచించారు. పేద వర్గాల ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న పథకాలు వారికి అందే విధంగా చూడాలని తెలిపారు. భూ



సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పన, ఆర్థిక సహకారం వంటి అంశాల పై అర్జీలు రావడం జరుగుచున్నదని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి కి 47 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ ప్రజావాణి లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బీఆర్ఎస్ కుషాక్...

## కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్పర్సన్, అడువాల జ్యోతి లక్ష్మణ్

## ఇద్దరు కౌన్సిలర్లు, భారాస నేతలు

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల మార్చ్ 11 (ప్రజామంటలు):** జగిత్యాలలో బీఆర్ఎస్ కు బారి షాక్ తగిలింది. జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఒక బిఆర్ఎస్ కౌన్సిలరు చదువుల తిరుపతమ్మ తో పాటు, ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ, పెద్దఎత్తున బారాస నాయకులు పార్టీని వీడి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇటీవల జగిత్యాల పురపాలికలో చైర్పర్సన్ ఎన్నిక నిర్వహించగా భారాసకు చెందిన 12 మంది కౌన్సిలర్లు, ప్రతిపక్షాల సహకారం, అనుకూల కౌన్సిలర్లు మద్దతు



తెలిపారు. దీంతో పురపాలిక చేర్ పర్సన్ గాజ్యోతి ఎంపికయ్యారు. దీంతో జ్యోతి తో పాటు బారాస నాయకులు, యువ న్యాయవాది సిరిపురం మహేందర్, బోగోజి ముఖేష్ ఖన్నా, ఆడేపు సత్యం, సిరిపురం వెంకటయ్య, తిరుమలయ్య లు భారాస ను వీడి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా జీవన్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీకోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన, మైనారిటీ తో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.... మళ్ళీ మేము సొంతింటిలోకి వచ్చామని, జీవన్ రెడ్డి నాయకత్వంలో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష, 30 మంది యువత బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలో నుండి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, విజయలక్ష్మి, శంకర్, గాజంగి నందయ్య,అనిత, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, ములస్థం లలిత, నాయకులు మన్సూర్, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, చిట్ల అంజన్న అనుమల్ల చంద్రం, గౌతం రెడ్డి, రఘువీర్ గౌడ్, సామ్రాట్, బొల్లి శేఖర్, మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత,రక్షణకు షీ టీమ్స్తో మరింత భరోసా

## ఆపద సమయంలో జిల్లా షీ టీమ్ నెంబర్ 8712670783 కు పిర్యాదు చేయవచ్చు

**జగిత్యాల మార్చ్ 11 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు శ్రీ చైతన్య స్కూల్, జగిత్యాలలో షీ టీం, ఏహెచ్టియూ టీమ్, ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరఫున షీ టీమ్ ను




ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 8712670783 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా పరిధిలో పాఠశాలలు/ కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 8712670783 కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వలీ బెగ్, ఉమెన్ కానిస్టేబుల్ లు సౌజన్య, పూజిత, మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ డెస్కులతో కూడిన స్కూల్ బ్యాగుల పంపిణీ

**ఇబ్రహీంపట్నం మార్చ్ 11 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ చదువుతున్న విద్యార్థులందరికీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవతో ఓఎన్ జిసి ద్వారా సి ఎస్ ఆర్ కార్యక్రమం కింద ఐఐటి కాన్పూర్ వారిచే అభివృద్ధి చేయబడ్డ ఎడ్యుకేషనల్ డెస్కులతో కూడిన స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. మండల లోని అన్ని ప్రైమరీ పాఠశాలలో ఈ స్కూల్ బ్యాగ్ ల పంపిణి



ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి అన్నారు. దేశం లోప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు ప్రభుత్వం పాఠశాలలను మునుపేనాడు లేని విధంగా అభివృద్ధి చేసారని ముందు ముందు కూడా ప్రతి స్కూల్లో అన్ని రకాల వసతుల కల్పన కోసం కృషి చేస్తా%శీ% అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శిలు సుంచు రణధీర్, పంతగి వెంకటేష్, జిల్లా ఓబీసీ కార్యదర్శి బండి గోపాల్, మండల ఉపాధ్యక్షులు బాలే రావ్ రాజేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు మహేందర్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి సురేష్, బూత్ అధ్యక్షులు, మారుతీ, శ్రీనివాస్, రాజేందర్, రాజేష్, మల్లేష్, లక్ష్మణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్కెడిసి జగిత్యాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

**జగిత్యాల మార్చ్ 11 (ప్రజామంటలు):** రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల జగిత్యాల వారి ఆధ్వర్యంలో గుండ్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ మరియు పాఠశాల పరిసర ప్రాంతంలో శ్రమదానం చేయడం జరిగింది. తదనంతరం మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ గోపికృష్ణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూనిఫామ్ లేని సైనికులని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్తదానం నేత్రదానం అవయవ దానం పట్ల అవగాహన కలిగి ఉండి సమాజాన్ని చైతన్యపరచాలన్నారు. గాంధీజీ



కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే సాధ్యమని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి మాజీ సర్పంచ్ వర్యులు సంపత్ పోరుమల్ల గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ భూమా రెడ్డి వివిధ సంఘ నేతలు కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు జి రాకేష్ ఎం డి అప్సర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# 9వ రోజు ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు

**జగిత్యాల మార్చ్ 11 (ప్రజామంటలు):** సోమవారం ప్రథమ సంవత్సర జనరల్ విద్యార్థులకు జరిగిన, భౌతిక శాస్త్రము, అర్థశాస్త్రం పరీక్షలో 6361 మంది విద్యార్థులకు 6157 మంది హాజరైనారు. 204 మంది విద్యార్థులు గైరాజర్ అయినారు. ఒకేషనల్ విభాగంలో 1098 విద్యార్థులకు గాను 951 మంది విద్యార్థులు హాజరైనారు. 145 మంది విద్యార్థులు గైరాజరైనారు. మొత్తం మీద 95.29 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు. ఈ రోజు ఫ్లయింగ్ స్క్వాడ్ లు, సిట్టింగ్ స్క్వాడ్ లు,డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ,మరియు పరీక్షల కన్వీనర్ కలిసి మొత్తం 16 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ మిగిలిన పరీక్షలలో విద్యార్థులు వారి పరీక్షా



కేంద్రానికి ఉదయం 8:45 నిమిషముల కంటే ముందుగానే చేరుకుని వారికి కేటాయించిన సీట్లో కూర్చోవాలని పరీక్షల కన్వీనర్ బి. నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. మానసిక ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు టెలి మానస్ 14416 నెంబర్ కు ఫోన్ చేసి వైద్య సహకారాన్ని పొందవలసిందిగా పరీక్షల కన్వీనర్ ప్రకటనలో తెలిపారు.

# ప్రకృతి వైపరీత్యాల పై ఈ నెల 11నుండి 18 వరకు అవగాహన

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**జగిత్యాల మార్చ్ 11 (ప్రజామంటలు):** ప్రకృతి, వైపరీత్యాలను, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడం కోసం




ఏర్పాటు చేయబడిన దళం ఈ నెల 11 నుండి 18 వ తేదీ వరకు జగిత్యాల జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 1-30లకు. కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్ డిఆర్ఎఫ్ దళం అధికారులు వచ్చిన నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ%ూ%. జిల్లాలో ప్రకృతి వైపరీత్యాల వలన నష్టాలు సంభవించకుండా సహకారం అందించడం, ముందస్తు చర్యలు తీసుకోవడం కోసం అవగాహన కల్పించడానికి జిల్లాలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాజేంద్ర కుమార్, ఇన్స్పెక్టర్ నేతృత్వంలో దళం జిల్లాలో పర్యటించి , విపత్తులు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరిస్తారని తెలిపారు.

# గంజాయి సేవించొద్దు, జీవితం నాశనం చేసుకోవద్దు

## డీఎస్పీ రఘు చందర్

**జగిత్యాల మార్చి 11 (ప్రజామంటలు):** దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దు అని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు గంజాయి సేవిస్తూ పట్టుబడి జగిత్యాల సబ్ జైల్లో ఉన్నవారికి



ఈరోజు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.... గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా చాలావరకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని అన్నారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం మంచి మార్గమని అయినా మార్పు రాకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు . చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని లేని పక్షంలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కౌన్సిలింగ్ లలో కూడా మాదక ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది తెలియజేశారు.గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని మీ చుట్టుపక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు. గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కౌన్సిలర్ నాగేశ్వర్ ద్వారా గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి, ఆరోగ్య సమస్యల గురించి వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ టి ఎస్- నాబ్ కోఆర్డినేటర్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు, సబ్ జైలర్ మోగ్లేష్ పాల్గొన్నారు.




## అవార్డు కోసం వచ్చిన శునకం

అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ ఏడాది ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ఓ శునకం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా దీని గురించే ప్రస్తావన. ఆస్కార్ కోసం వివిధ విభాగాల్లో పోటీపడిన చిత్రాల్లో 'అనాటమీ ఆఫ్ ఎ ఫాల్' ఒకటి. బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే కేటగిరీలో ఇది అవార్డును సొంతం చేసుకుంది. ఈ సినిమాలో నటించిన మెస్సీ అనే శునకం కూడా అవార్డుల ప్రదానోత్సవానికి వచ్చింది. అంతేకాదు అవార్డులు అందుకున్న వారిని ప్రోత్సహిస్తూ చప్పట్లు కూడా కొట్టింది. దాంతో ఈ ఏడాది వేడుకలో ఇదే స్పెషల్ అని అక్కడికి వచ్చిన ప్రముఖు లందరూ దానితో సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు దీనిపై ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. 'దీనికి ఇప్పుడే ఆస్కార్ ఇవ్వండి' అని ఒకరు కామెంట్ పెట్టగా.. 'మెస్సీ ది డాగ్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు తీసుకోడానికి సిద్ధంగా ఉంది' అని మరొకరు పోస్ట్ పెట్టారు. 'ఈ ఏడాది వేడుకల్లో దీని చప్పట్లు బెస్ట్ మూమెంట్' అని ఇంకొకరు స్పందించారు. ఆ పోస్ట్‌లు మీరూ చూసేయండి.

# ఓపెన్ హైమర్‌కు అవార్డుల పంట

### 7 కేటగిరీల్లో ఆస్కార్ అవార్డులు




ప్రస్తుతం ఎక్కడ చూసినా 'ఓపెన్‌హైమర్' చిత్రం పేరే వినిపిస్తోంది. విడుదలైన దగ్గర నుంచి వార్తల్లో నిలిచిన ఈ సినిమా.. సినీ రంగంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల్లో సత్తా చాటింది. ఏకంగా 7 కేటగిరీల్లో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ దర్శకత్వంలో వచ్చిన 'ఓపెన్‌హైమర్' గురించి కొన్ని ఆసక్తికర విషయాలు చూద్దాం.. దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ 'ఓపెన్‌హైమర్' కోసం మూడేళ్లు కష్టపడ్డారు. 2020లో వచ్చిన 'టెనెట్' తర్వాత ఆయన పూర్తి శ్రద్ధ ఈ చిత్రంపైనే పెట్టారు. ప్రతి సన్నివేశాన్ని అద్భుతంగా మలిచి విజువల్ వండర్‌ను సృష్టించారు. ఇప్పుడు ఆ కష్టానికి ప్రతిఫలం దక్కింది. ఉత్తమ దర్శకుడిగా ఆస్కార్ వరించింది. సాధారణంగా నోలన్ సినిమాల్లో మనసును కదిలించే దృశ్యాలు ఎక్కువగా ఉంటాయి. అయితే, 'ఓపెన్‌హైమర్'లో మొదటిసారి శృంగార సన్నివేశాన్ని చేర్చారు. ఈ సీన్‌పై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'ఇంతకు ముందు ఎప్పుడూ చేయని పనులు చేయాలంటే సవాలుగా ఉంటుంది. ఈ సీన్ పెట్టాలంటే భయపడ్డాను. తగు జాగ్రత్తలు తీసుకున్నాను' అన్నారు. క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన మొదటి బయోపిక్ 'ఓపెన్‌హైమర్' కావడం విశేషం. దీన్ని 'ది ట్రయంఫ్ అండ్ ట్రాజెడీ ఆఫ్ జె రాబర్ట్ ఓపెన్‌హైమర్' అనే పుస్తకం ఆధారంగా రూపొందించారు. ఈ ఆస్కార్ విన్నింగ్ దర్శకుడు 'ఓపెన్‌హైమర్' నిడివి విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయలేదు. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రం ఇంటర్ స్టెల్లార్ 2 గంటల 49 నిమిషాల నిడివి ఉండగా.. ఈ చిత్రం మూడు గంటల రన్‌టైమ్‌తో ఆయన చిత్రాల్లో తొలి స్థానంలో నిలిచింది. అంత పెద్ద చిత్రమైనప్పటికీ దీనికి విపరీతమైన ప్రేక్షకాదరణ లభించింది. ఈ సినిమాలో సీజీఐ అంటే కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజరీ ను ఉపయోగించకపోవడం గమనార్హం. ఇందులోని న్యూక్లియర్ పేలుడు దృశ్యాలతో కూడిన ÷-లకైమాక్స్‌లో సీజీఐ సాయం లేకుండా రీక్రియేట్ చేశారు. దీనిపై మాట్లాడుతూ.. క్వాంటమ్ డైనమిక్స్, ఫిజిక్స్‌ను వీలైనంత వాస్తవికంగా చిత్రీకరించాలనుకొని ఇలా చేసినట్లు వెల్లడించారు. గతేడాది జులై 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంపై విమర్శలూ వచ్చాయి. ఈ సినిమాలోని ఓ శృంగార సన్నివేశంలో మతగ్రంథాలను చూపించడంపై కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కరెక్ట్ కాదంటూ పోస్ట్‌లు పెట్టారు. ఆ సీన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.



## ఓటిటిలో ఆస్కార్ సినిమాలు

సినీ ప్రియులకు పండగ రోజు. వారి అభిమాన చిత్రాలు ఆస్కార్ అవార్డులను సొంతం చేసుకున్నరోజు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సారి కూడా లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ ఈ వేడుకకు వేదికగా మారింది. దీంతో ఆస్కార్ అవార్డులు గెలిచిన చిత్రాలు.. ఇప్పుడు ఏ ఓటీటీల్లో స్ట్రీమింగ్ అవుతున్నాయో తెలుసుకునే పనిలో పడ్డారు సినీ ప్రియులు.

ఓపెన్‌హైమర్: జియో సినిమా (మార్చి 21 నుంచి అందుబాటులోకి రానుంది)

పూర్ థింగ్స్: డిస్నీహాట్ స్టార్

ది హోల్డోవర్స్: అమెజాన్ ప్రైమ్

అమెరికన్ ఫిక్షన్: అమెజాన్ ప్రైమ్ వీడియో

అనాటమీ ఆఫ్ ఎ ఫాల్: అమెజాన్ ప్రైమ్ వీడియో

ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్: అమెజాన్ ప్రైమ్ వీడియో


బార్బీ (ఃజీసశితి।): జియో సినిమా

గాడ్జిల్లా మైనస్ వన్: ప్రస్తుతం అందుబాటులో లేదు

## ఆస్కార్ వేదికపై ఆర్ఆర్ఆర్ మరోమారు మెరుపులు

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆర్ఆర్ఆర్' ఈ ఏడాది ఆస్కార్ వేదికపైన మరోసారి మెరిసింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. ఇందులో మరోసారి 'ఆర్ఆర్ఆర్' దృశ్యాలు కనిపించాయి. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా 'ఆర్ఆర్ఆర్' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గతేడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 'నాటునాటు' పాట ఆస్కార్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కోట్ల మంది భారతీయుల కలను నిజం చేసిన ఆ పాటలోని స్టెప్స్ తాజాగా జరిగిన ఆస్కార్ ప్రదానోత్సవంలోనూ కనిపిం చాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డును ప్రకటించే క్రమంలో తెరపై 'నాటునాటు' పాటను ప్రదర్శిం చారు. అలాగే ఇప్పటి వరకు సినిమాల్లో వచ్చిన బెస్ట్ స్టంట్స్‌కు సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై చూపించారు. ఇందులోనూ 'ఆర్ఆర్ఆర్' లోని రెండు యాక్షన్ షాట్స్‌ను చూపడం విశేషం. దీనికి సంబంధించిన వీడియోలను 'ఆర్ఆర్ఆర్' తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. దీంతో సినీప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'ప్రపంచం ఇంకా నాటునాటు ఫీవర్ నుంచి బయటకు రాలేకపోతోంది' అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ఏడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డు 'బార్బీ' చిత్రంలోని 'వాట్ వాస్ ఐ మేడ్ ఫర్' అనే పాటకు వచ్చింది. ఈసారి ఆస్కార్‌లో క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన బయోగ్రాఫికల్ థ్రిల్లర్ 'ఓపెన్‌హైమర్' హవా కొనసాగింది. ఉత్తమ చిత్రంతో సహా మొత్తం ఏడు కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది.

# జపాన్ యానిమేటర్‌కు ఆస్కార్



### 20 ఏళ్ల తరవాత మరోమారు అవార్డు

జపాన్ ప్రఖ్యాత యానిమేటర్ హయావో మియాజాకి ఈ ఏడాది ఆస్కార్ అందుకున్నాడు. ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రానికి వర్క్ చేసినందుకు ఆయన్ను ఆ అవార్డు వరించింది. అయితే దాదాపు 20 ఏళ్ల బ్రేక్ తర్వాత హయావో రెండోసారి ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం విశేషం. 2003లో తొలిసారి అతను తన ఖాతాలో ఆస్కార్ వేసుకున్నాడు. స్పిరిటెడ్ అవే చిత్రానికి ఆ అవార్డు దక్కింది. ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రాన్ని సెమీ ఆటోబయోగ్రఫీ తరహాలో తీశారు. ఆస్కార్స్‌లో బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ క్యాటగిరీలో అది అవార్డును ఎగురేసుకుపోయింది. యానిమేషన్ హౌజ్ స్టూడియో గిబ్లి వ్యవస్థాపకుడు ఈయనే. 2014లో హయావో గౌరవ ఆస్కార్‌ను కూడా అందుకున్నారు. కంప్యూటర్ గ్రాఫిక్స్‌లో ప్రత్యేక శైలితో హయావో ఆకట్టుకున్నాడు. గడిచిన దశాబ్దంలో తాను పనిచేయడం సంతోషకరంగా ఉందన్నాడు. 83 ఏళ్ల జపాన్ యానిమేటర్ హయావో మియాజాకి తీసిన ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రానికి గ్లోడెన్ గ్లోబ్ అవార్డు కూడా దక్కింది. డిస్నీ తీసిన ఎలిమెంటల్, స్పైడర్ మ్యాన్ ఎక్రాస్ ద స్పైడర్ వర్స్ చిత్రాలను బీట్ చేసిందా సినిమా. ఓ చిన్న పిల్లోడు రెండో ప్రపంచ యుద్ధ సమయంలో తల్లికి దూరమైన తర్వాత ఓ బాతు లాంటి పక్షికి దగ్గరవుతాడు. ఆ కథాంశంతోనే బాయ్ అండ్ ద హీరన్ చిత్రాన్ని తీశారు.



## రహస్యతో కిరణ్ అబ్బవరం ప్రేమ

### త్వరలోనే పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు వెల్లడి

టాలీవుడ్‌లో ఇంకో యువ నటుడు పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. తనదైన శైలిలో, యాసతో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టబోతున్నారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగులో నటుడిగా ఆరంగేట్రం చేసిన కిరణ్ ఇప్పుడు అదే సినిమాలో కథానాయికగా చేసిన రహస్యని వివాహం చేసుకోబోతున్నాడు. ఈ విషయాన్నీ అయన అధికారికంగా ప్రకటించారు. తన పక్కన కథానాయికగా చేసిన సహచర నటిని కిరణ్ అబ్బవరం పెళ్లిచేసుకోబోతున్నారని ప్రకటించారు. వీరిద్దరూ ఆ సినిమా విడుదలైన దగ్గర నుంచి ప్రేమలో వున్నట్టుగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ఇద్దరూ ఇక వివాహ బంధంలోకి అడుగు పెట్టాలని అనుకున్నారని, అందుకు తమ కుటుంబంలోని పెద్దల అనుమతి తీసుకున్నారని తెలిసింది. కిరణ్ అబ్బవరం, రహస్య గత ఐదేళ్లుగా ప్రేమించుకుని, రిలేషన్ షిప్ లో ఉంటున్నారు అని ఈ ప్రకటనలో తెలిపారు. ఈ వారమే ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరగనుంది అని తెలిపారు. తన జీవితాన్ని ఎప్పుడూ ప్రైవేట్ గా ఉంచుకుంటారు కిరణ్ అబ్బవరం. తన వ్యక్తిగత విషయాలు బయటకు ఫోకస్ కానివ్వరు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సింపుల్ గా, ప్రైవేట్ గా ఈ నిశ్చితార్థ కార్యక్రమం జరగనుంది. ఈ నిశ్చితార్థం, పెళ్లికి సంబంధించిన తేదీలు, ఇతర వివరాలు త్వరలో కిరణ్ అబ్బవరం తరపున అతని టీమ్ వెల్లడించనుంది. కెరీర్ పరంగా చూస్తే కిరణ్ అబ్బవరం ప్రస్తుతం 'దిల్ రూబా' సినిమాతో పాటు 1970వ దశకం నేపథ్యంతో సాగే ఓ పీరియాడిక్ మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాల పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తారు.

## పుష్ప-2 సినిమా కోసం విశాఖకు అల్లు అర్జున్

### భారీగా తరలివచ్చి స్వాగతించిన అభిమానులు

అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వెళ్లారు. ఇప్పుడు ఈ రెండో పార్టు ఆగస్టు 15న విడుదలవుతోంది. అందుకోసం షూటింగ్ కూడా త్వరితగతిని పూర్తి చెయ్యడానికి చూస్తున్నారు. ఈ సినిమాకి దర్శకుడు సుకుమార్, నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ కోసమని విశాఖపట్నం వెళ్లిన అల్లు అర్జున్ కి విశాఖ విమానాశ్రయంలో అయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. అతను హైదరాబాదు నుండి విశాఖపట్నం బయలుదేరగానే విశాఖ విమానాశ్రయానికి పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అభిమానులు చేరుకున్నారు. విమానాశ్రయం నుండి బయటకి వచ్చిన అర్జున్ అభిమానులకి అభివాదం చేస్తూనే ఇక తాను బస చేసిన హోటల్ వరకు వెళ్లారు. అల్లు అర్జున్ కూడా ఇంతమంది అభిమానులు వస్తారని ముందుగా ఊహించి వుండరు. మామూలుగా సినిమా నటులు హైదరాబాదు నుండి బయట ప్రదేశాలకి వెళ్ళినప్పుడు విమానాశ్రయం దగ్గర కొంతమంది అభిమానులు ఉంటూ వుంటారు. కానీ అర్జున్ విషయంలో అలా కాకుండా కొన్ని వేలమంది అభిమానులు విమానాశ్రయానికి రావటంతో పాటు, తన అభిమాన నటుడు వాహనం ముందు కొన్ని వందల మోటారు సైకిళ్లతో ప్రయాణం చేస్తూ పూల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ కి ఇప్పుడు ఎంత క్రేజ్ వుంది అనేది తెలుస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేట్‌తో మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తుంది. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఈ రోజు నుంచి వైజాగ్‌లో ప్రారంభమైంది. అభిమానులు ఆప్యాయతను చూసి ఐకాన్‌స్టార్ ఫిదా అయిపోయారు.



## సలార్ -2 షూటింగ్ త్వరలోనే..

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్'. గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దీంతో దీని రెండోభాగం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దీనిపై అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ప్రభాస్ మంచి స్నేహితులం. ఎప్పుడూ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటూ టచ్‌లో ఉంటాం. సలార్ రెండో భాగం షూటింగ్ అతి త్వరలోనే ప్రారభం కానుంది' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది దీని విడుదలకు ఎ÷-లాన్ చేసినట్లు తెలిపారు. దీంతో వచ్చే నెలలో సలార్ సెట్స్ పైకి వెళ్లడం ఖాయమంటున్నారు అభిమానులు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో రూపొందించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెబుతారో అని ప్రేక్షకులు ఈ సీక్వెల్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తోన్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది.

## దర్శకుడు సూర్య కిరణ్ కన్నుమూత

తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. నటుడు, దర్శకుడు సూర్య కిరణ్ కన్నుమూశారు. గత కొద్ది రోజులు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుది శ్వాస విడిచారు. తెలుగులో సుమంత్ హీరోగా నటించిన 'సత్యం'తో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ మూవీ ఇద్దరి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. సూర్యకిరణ్ 'మాస్టర్' సురేష్ పేరుతో 200లకు పైగా చిత్రాల్లో బాల నటుడిగా చేశారు. ఆ తర్వాత సహాయ నటుడిగానూ పలు చిత్రాల్లో కనిపించారు. బాలనటుడిగా, సహాయ నటుడిగా నటించారు. 'సత్యం' తర్వాత 'ధన 51', 'బ్రహ్మాస్త్రం', 'రాజు భాయ్', 'చాప్టర్-6' చిత్రాలకు దర్శకత్వం వహించారు. బిగ్‌బాస్‌సీజన్-4లోనూ కంటెస్టెంట్‌గా పోటీపడ్డారు. సూర్యకిరణ్ టి.ఎస్.మణి, రాధాలకు చెన్నైలో జన్మించారు. వీరి స్వస్థలం కేరళలోని తిరువనంతపురం. సూర్య కిరణ్ సోదరి సుజిత కూడా నటే. తమిళ, తెలుగు చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటిస్తున్నారు. కథానాయిక కల్యాణిని సూర్యకిరణ్ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో ఇద్దరూ విడిపోయారు.



## విరాట్ కోహ్లీ ఆర్సీబీతో 16 సంవత్సరాలు పూర్తి



విరాట్ కోహ్లీఆర్సీబీతో 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. 2008 రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో చేరిన విరాట్ కోహ్లీ.. అప్పటి నుంచి వారితోనే కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు లీగ్ లోని ప్రతి సీజన్ లో ఒక ఫ్రాంఛైజీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. విరాట్ కోహ్లీ మొదటగా రూ.12 లక్షలకు ఆర్సీబీలో చేరాడు. ఐపీఎల్ 2008 డ్రాఫ్ట్ లో విరాట్ కోహ్లీ రూ.12 లక్షలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో చేరాడు. విరాట్ కోహ్లీ 2008 నుండి 2010 వరకు ప్రతి సంవత్సరం రూ.12 లక్షలు సంపాదించాడు. అతను 2008లో క్యాప్డ్ ప్లేయర్ గా మారాడు. దీంతో అతని స్థాయి ఒక్కసారిగా పెరిగిపోయింది. అయితే ఐపీఎల్ ప్రారంభంలో కోహ్లీ చాలా కష్టపడ్డాడు. ఐపీఎల్ 2010 తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వారి జట్టులో కొన్ని మార్పులు చేసింది. కేవలం కోహ్లీని మాత్రమే ఉంచుకుంది. అంతేకాకుండా.. కోహ్లీకి భారీ పారితోషికాన్ని కూడా అందించింది. అతని జీతం అప్పుడు రూ.8.28 కోట్లకు పెరిగింది. విరాట్ కోహ్లీ 2011 నుండి 2013 వరకు ప్రతి సంవత్సరం రూ.8.28 కోట్లు సంపాదించాడు. 2014లో మెగావేలం జరిగింది. ఐపీఎల్ ఏడవ ఎడిషన్ కు ముందు కోహ్లీ మరో వేతన పెంపును అందుకున్నాడు. ఐపీఎల్ 2014 మెగా వేలానికి ముందు ఆర్సీబీ రిటైన్ చేసిన ముగ్గురు ఆటగాళ్లలో విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడు. తర్వాత నాలుగు సీజన్లలో రూ.12.5 కోట్ల వేతనం పొందాడు. ఆర్సీబీ ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ లను కూడా రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ లో అత్యధిక పారితోషికం తీసుకునే ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఆర్సీబీ అతనిని రూ. 17 కోట్లకు రిటైన్ చేయడంతో చరిత్రలో అత్యధిక పారితోషికం పొందిన ఆటగాడిగా నిలిచాడు. అత్యధిక రిటెన్షన్ ధర కంటే 2 కోట్లు ఎక్కువ. విరాట్ కోహ్లీ తర్వాత నాలుగు సంవత్సరాల పాటు చార్టులను పాలించాడు. ఐపీఎల్ 2018 నుండి 2021 వరకు ప్రతి సంవత్సరం రూ.17 కోట్లు సంపాదించాడు. ఐపీఎల్ 2021 తర్వాత అతను ఆర్సీబీ కెప్టెన్ గా కూడా బాధ్యతలు నిర్వర్తించాడు. కోహ్లీ 2013 నుంచి 2021 వరకు పూర్తిగా కెప్టెన్ గా ఉన్నాడు. ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు విరాట్ కోహ్లీని ఆర్సీబీ తన వద్ద ఉంచుకున్న తర్వాత.. అతని జీతం రూ. 17 కోట్ల నుంచి రూ. 15 కోట్లకు పడిపోయింది. అయినప్పటికీ ఆర్సీబీలో అత్యధికంగా చెల్లిస్తుంది కోహ్లీకే.



### ఛాంపియన్స్ ట్రోఫీ కోసం

# పాక్‌కు వెళ్లనున్న భారత్

వచ్చే వారం దుబాయ్‌లో జరిగే ఐసీసీ సమావేశంలో పాకిస్తాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ భాగస్వామ్యానికి సంబంధించి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కొత్త ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ బీసీసీఐ సెక్రటరీ జే షా నుంచి స్పష్టమైన హామీ కోరే అవకాశం ఉంది. అయితే, టోర్నీకి దాదాపు ఏడాది సమయం ఉన్నందున ఈ దశలో గణనీయమైన పురోగతి సాధించే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ సమావేశంలో నఖ్వీ ఐసీసీ చీఫ్‌లతో పాటు జే షాతో చర్చించే అవకాశం ఉంది. అయితే, టోర్నమెంట్ 2025 ఫిబ్రవరి-మార్చిలో జరగాల్సి ఉన్నందున, జట్టును పాకిస్తాన్‌కు పంపే అంశంపై బీసీసీఐ నేరుగా చర్చించే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పాకిస్థాన్‌లో నిర్వహించేందుకు ఐసీసీ అంగీకరించిన సంగతి తెలిసిందే. 8 దేశాల మధ్య జరిగే ఈ టోర్నీ చివరిసారిగా 2017లో ఇంగ్లండ్‌లో నిర్వహించారు. ఆ సమయంలో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ క్రికెట్ జట్టు టైటిల్ గెలుచుకుంది. పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చింది. ఆ సమయంలో భారత్, శ్రీలంకతో పాటు పాకిస్థాన్ వన్డే ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇచ్చింది. అయితే ఈ టోర్నీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటిస్తుందా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. వచ్చే వారం దుబాయ్‌లో జరగనున్న ఐసీసీ సమావేశంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ టీమిండియా ఆడడంపై కచ్చితమైన హామీని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఆ అవకాశం లేదు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం వచ్చే వారం దుబాయ్‌లో జరగనుంది. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) సెక్రటరీ షాతో పాటు గ్లోబల్ బాడీ ఉన్నతాధికారులతో మాట్లాడాలని నఖ్వీ యోచిస్తున్నారు. అయితే 2025 ఫిబ్రవరి-మార్చిలో జరిగే టోర్నమెంట్ కోసం భారత బోర్డు తక్షణమే పాకిస్తాన్ పర్యటనకు కట్టుబడి ఉండదు. ఎందుకంటే దీనికి ఒక సంవత్సరం సమయం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ అనేది %×జజ% టోర్నమెంట్. ఇతర క్రికెట్ ఆడే దేశాలన్నీ పాకిస్తాన్‌కు వెళ్తున్నాయి. అయితే, ఈ విషయాన్ని %దీజజ×% పూర్తిగా తలుపులు మూసివేయలేదు. అయితే టోర్నీ ప్రారంభానికి కనీసం కొన్ని వారాల ముందు భారత ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. గత సంవత్సరం ఉపయోగించిన హైబ్రిడ్ మోడల్‌ను మాత్రం పీసీబీ వ్యతిరేకిస్తోంది. పీసీబీకి ఉన్న అతి పెద్ద ఆందోళన ఏమిటంటే, భారతదేశం తన జట్టును పాకిస్తాన్‌కు పంపుతుందా, గత సంవత్సరం ఆసియా కప్ సమస్యలు పునరావృతం అవుతాయా అని మదనపడుతోంది. బీసీసీఐ ప్రకారం, పాకిస్తాన్‌లో ఆడటంపై భారత ప్రభుత్వం మాత్రమే నిర్ణయం తీసుకోగలదని, బీసీసీఐ ప్రభుత్వ ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని తెలుస్తోంది. అలాగే, ప్రభుత్వం నుంచి అనుమతి పొందడం చాలా తొందరగా ఉంటుంది. భారత జట్టు చివరిసారిగా 2008 ఆసియాకప్ సందర్భంగా పాకిస్థాన్‌ను సందర్శించింది. ఆ తర్వాత 2011 వన్డే ప్రపంచకప్, 2016 టీ20 ప్రపంచకప్, 2023 వన్డే ప్రపంచకప్ కోసం పాకిస్థాన్ భారత్‌కు వచ్చింది. మూలాల ప్రకారం, కరాచీ, లాహోర్, రావల్పిండిలోని స్టేడియాల అప్‌గ్రేడేషన్ గురించి, పాకిస్తాన్‌లో భారత్ ఆడటంపై పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరి గురించి కూడా నఖ్వీ ఐసీసీ, బోర్డుకి వివరించనున్నారు.



## సీఎస్‌కే సారథిగా రోహిత్ శర్మ!!

షాకింగ్ న్యూస్ చెప్పిన చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్సీజన్ 17 మార్చి 22 నుంచి ప్రారంభమవుతుంది. ఈసారి ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడుతున్నాయి. ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ అని కూడా వినిపిస్తున్నాయి. దీన్ని బట్టి రోహిత్ శర్మ వచ్చే ఏడాది సీఎస్‌కే ఆడతాడా అనే ప్రశ్న తలెత్తింది. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మచెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉండబోతున్నారా? ఇలాంటి ప్రశ్నకు ప్రధాన కారణం మాజీ ఆటగాడు అంబటి రాయుడు చేసిన ప్రకటనే. ఎందుకంటే ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకున్న హిట్‌మ్యాన్ ఈ ఐపీఎల్‌లో బ్యాటర్‌గా మాత్రమే ఆడబోతున్నాడు. అయితే వచ్చే ఏడాది రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరపున ఆడడం చూడొచ్చు. మెగా వేలం 2025లో జరగనున్నందున, ఈ సమయంలో హిట్‌మ్యాన్ యాక్షన్‌లో కనిపించే అవకాశం ఉంది. అందుకే వేలంలో కనిపించే రోహిత్ శర్మను చెన్నై సూపర్ కింగ్స్ కొనుగోలు చేయాలనే కోరికను అంబటి రాయుడు వ్యక్తం చేశాడు.ఓ ప్రైవేట్ ఛానెల్‌తో మాట్లాడిన అంబటి రాయుడు రోహిత్ శర్మ మరో ఐదేళ్ల పాటు ఐపీఎల్ ఆడతాడని అభిప్రాయపడ్డాడు. అతను నాయకుడిగా కొనసాగాలనుకుంటే, చాలా మంది ఫ్రాంఛైజీలు అతనిని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంటారు.2025లో రోహిత్ శర్మ చెన్నై తరపున ఆడాలని నేను కోరుకుంటున్నాను. ఎంఎస్ ధోని రిటైరైతే చెన్నై సూపర్ కింగ్స్‌ను రోహిత్ శర్మ నడిపించవచ్చు. అందుకే హిట్‌మ్యాన్ సీఎస్‌కే జట్టుకు కెప్టెన్‌గా రావాలని చూస్తున్నానని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు. దీని ప్రకారం, 2025 మెగా వేలంలో రోహిత్ శర్మ కనిపిస్తే, చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని కొనుగోలు చేస్తుందో లేదో చూడాలి. ముంబై ఇండియన్స్ జట్టుకు సక్సెస్ ఫుల్ కెప్టెన్ గా కొనసాగుతున్న రోహిత్ శర్మ ఈసారి హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడడం విశేషం.

## భారత ఆటగాళ్లకు నా వీడియోలను చూపించా..

### అందుకే సిక్సర్లు బాదుతున్నారు: ద్రవిడ్

శనివారం ఇంగ్లండ్‌తో ముగిసిన ఐదవ టెస్టులో భారత్ ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 4-1 తేడాతో రోహిత్ సేన కైవసం చేసుకుంది. భారత జట్టు తమ స్వదేశీ రికార్డును నిలబెట్టుకోవడంపై టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సంతోషం వ్యక్తం చేశారు. అలానే ఈ సిరీస్‌లో భారత ప్లేయర్స్ బాగా సిక్సులు బాదారని ప్రశంసించారు. సిక్సర్లు బాదడంలో రోహిత్ శర్మ లాంటి హిట్టర్ మరొకరు లేరని ద్రవిడ్ పేర్కొన్నారు. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ జట్లు కలిపి 102 సిక్సర్లు బాదాయి. ఇందులో భారత్ 72 పరుగులు సిక్సర్లు బాదితే.. ఇంగ్లండ్ 30 కొట్టారు. అంటే ఇంగ్లండ్ కంటే డబుల్ సిక్సర్లు టీమిండియా ప్లేయర్స్ కొట్టారు. దీనిపై మ్యాచ్ అనంతరం కోచ్ రాహుల్ ద్రవిడ్ స్పందించాడు. 'మా ఆటగాళ్లకు నా వీడియోలు చూపించాను. అందుకే అలా సిక్సర్లు బాదుతున్నారు. జోక్స్ పక్కన పెడితే.. టెస్ట్ ఫార్మాట్లో ఏ ఆటగాడైనా సిక్సులు కొడుతుంటే చాలా బాగుంటుంది' అని ద్రవిడ్ చెప్పారు. 'భారత ఆటగాళ్లు వేరే స్థాయిలో ఆడారు. రోహిత్ శర్మ లాంటి గొప్ప సిక్స్ హిట్టర్ టీమిండియాకు ఉన్నాడు. షాట్ బాదడంలో తన పవర్, నైపుణ్యం అద్భుతం. బంతిని కొట్టిన ప్రతిసారీ అది ఔట్ అయినట్లు అనిపిస్తుంది. ఇది అద్భుతంగా ఉంటుంది. మొదటి టెస్టులో ఓడి వెనుకబడిపోవడం నిరాశపరిచింది. కానీ తిరిగి పుంజుకోవడం చాలా గొప్ప విషయం. మేం కొంతమంది కీలక ఆటగాళ్లను కోల్పోయాము. అయినా యువకులతో టెస్ట్ సిరీస్ గెలిచాం. భారతదేశంలో అద్భుతమైన ప్రతిభ ఉందని మేము నమ్ముతున్నాము. యువకులు బాగా రాణించడాన్ని చూడటం అద్భుతంగా ఉంది. ఒక మంచి బృందంతో కలిసి పని చేసే అవకాశం నాకు దక్కింది. రోహిత్ శర్మతో కలిసి పనిచేయడం చాలా అద్భుతంగా ఉంది. అతను అద్భుతమైన నాయకుడు' అని రాహుల్ ద్రవిడ్ పేర్కొన్నారు.

## మూడోసారైనా రోహిత్ సేన ఛాంపియన్‌గా మారేనా?

### భారత్, ఆస్ట్రేలియా మధ్యే డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్






క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా 2 టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టును పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఆస్ట్రేలియా విజయం తర్వాత, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో కీలక మార్పు వచ్చింది. న్యూజిలాండ్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో ఆస్ట్రేలియా లాభపడింది. ఇప్పుడు కంగారూ జట్టు రెండో స్థానానికి వచ్చింది. అదే సమయంలో భారత్ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ ఇప్పుడు మూడో స్థానంలో ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే, తదుపరి ఫైనల్ మ్యాచ్ టాప్ రెండు జట్ల మధ్య అంటే భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్నట్లు తెలుస్తోంది. చివరి ఫైనల్ కూడా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిందని, అందులో టీమ్ ఇండియా ఓటమిని ఎదుర్కోవలసి వచ్చిన సంగతి తెలిసిందే. అదే సమయంలో 2021లో జరిగిన డబ్ల్యూటీసీ తొలి ఫైనల్‌లో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుత %ఔజ% సైకిల్ ఫైనల్ జూన్ 2025లో లార్డ్స్‌లో జరగనుంది. ఆస్ట్రేలియా ఇప్పుడు రెండో స్థానానికి చేరుకుంది. ఆ జట్టుకు 62.50 శాతం పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియా ఇప్పటి వరకు 12 టెస్టులు ఆడింది. ఇందులో 8 విజయాలు, మూడు ఓటములు ఉన్నాయి. 1 మ్యాచ్ డ్రా అయింది. వివిధ కారణాలతో ఆస్ట్రేలియా 10 పాయింట్లను తగ్గించింది. దీని ఆధారంగా ప్రస్తుతం 62.50 శాతం పాయింట్లతో నిలిచింది. 9 టెస్టుల్లో భారత్ 6 గెలిచి, 2 ఓడిపోయి, ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. భారత్‌కు కూడా రెండు పాయింట్లు తగ్గాయి. ప్రస్తుతం భారత్‌కు 74 పాయింట్లు ఉన్నాయి. కాగా, పాయింట్ల శాతం 68.51లుగా నిలిచింది. మూడో ర్యాంక్‌లో ఉన్న న్యూజిలాండ్ ఇప్పటి వరకు 6 టెస్టులు ఆడింది. మూడు గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో కివీస్ జట్టుకు 50 శాతం పాయింట్లు ఉన్నాయి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో, ఒక జట్టు టెస్టులో గెలిస్తే 12 పాయింట్లు, టై అయితే 6 పాయింట్లు, డ్రా అయితే 4 పాయింట్లు పొందుతారు. ప్రతి జట్టు %ఔజ% సైకిల్‌లో వేర్వేరు సంఖ్యలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఇటువంటి పరిస్థితిలో, పాయింట్ల ఆధారంగా ర్యాంకింగ్ నిర్ణయించబడుతుంది. స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లో కోత పడనుంది. ఈ కారణంగా మూడు టెస్టులు గెలిచినా ఇంగ్లండ్ 21 పాయింట్లు మాత్రమే కలిగి ఉంది. ఆ జట్టుకు మొత్తం 19 పాయింట్లు కోత పడ్డాయి. రాబోయే కొద్ది నెలలపాటు భారత్ అగ్రస్థానంలో కొనసాగవచ్చు. బంగ్లాదేశ్-శ్రీలంక సిరీస్ తర్వాత కొన్ని రోజుల పాటు టెస్టు సిరీస్ జరగనుంది. ఈ సైకిల్‌లో భారత్ ఇంకా మూడు టెస్టుల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో రెండు స్వదేశంలో, ఒకటి ఆస్ట్రేలియాలో ఆడాల్సి ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ తర్వాత, అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో భారత్ 3 మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టులు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు రెండో స్థానంలో ఉంది. కాగా, ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో మరో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఏడాది చివర్లో భారత్‌తో 5 టెస్టుల సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇవ్వనుంది. గతసారి ఈ టెస్టు సిరీస్ ద్వారా ఫైనల్‌కు చేరిన రెండు జట్లను ఖరారు చేయగా, ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఈసారి కూడా ఫైనల్‌ను ఈ సిరీస్‌లోనే ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.



## ఒక్క పరుగు తేడాతో ఓటమి..

### గ్రౌండ్‌లోనే కన్నీళ్లు పెట్టుకున్న ఆర్సీబీ ప్లేయర్లు



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా ఆదివారం (మార్చి 10) జరిగిన పదిహేడవ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళలకు మరోసారి చుక్కెదురైంది. ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఆద్యంతం ఎంతో ఉత్కంఠగా, హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్ లో ఆర్సీబీ కేవలం ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైంది. గెలవాల్సిన మ్యాచ్ లో అనుకోకుండా ఓడిపోవడంతో ఆర్సీబీ ప్లేయర్లు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఓటమి బాధతో గ్రౌండ్‌లోనే కన్నీళ్లు పెట్టుకున్నారు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయానికి 182 పరుగులు చేయాల్సి ఉంది. చివరి బంతికి 2 పరుగులు కావాలి. కానీ %=జదీ% బ్యాటర్ రిచా ఘోష్ విన్నింగ్ షాట్ ఆడడంతో విఫలమైంది. ఈ ఓటమితో, %ఔూ% 2024లో %=జదీ%కి ప్లేఆఫ్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి.. %=జదీ% లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైన తర్వాత, కెమెరామెన్ %=జదీ% డగౌట్‌ను చూపించాడు. అక్కడ జట్టు కెప్టెన్ స్మృతి తీవ్ర నిరాశలో కనిపించింది. ఉబికి వస్తోన్న కన్నీళ్లను ఆపుకుంటూనే ప్రత్యర్థులకు కరచాలనం అందించింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గత మ్యాచ్‌లో యుపి వారియర్స్‌పై 139 పరుగుల లక్ష్యాన్ని సాధించడంలో విఫలమైన ఢిల్లీ బెంగళూరుపై ధాటిగా ఆడింది. ఓపెనింగ్ జోడీ షెఫాలీ వర్మ, మెగ్ లానింగ్ పవర్‌ప్లేలోనే 50 పరుగులు చేసి శుభారంభం అందించారు.ఆ తర్వాత జెమీమా రోడ్రిగ్స్, అలిస్ క్యాప్సీ మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. ముఖ్యంగా భారత బ్యాటర్ రోడ్రిగ్జ్ కేవలం 26 బంతుల్లోనే అర్ధ సెంచరీ నమోదు చేసింది. ఆ తర్వాత అలిస్ కీప్సీ కూడా వేగంఆ పరుగులు రాబట్టింది. వీరిద్దరి మధ్య 97 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. లక్ష్య ఛేదనలో బెంగళూరు విజయానికి ఆఖరి ఓవర్ లో 17 పరుగులు కావాలి. రిచా తొలి, ఐదో బంతుల్లో సిక్సర్లు బాది విజయంపై ఆశలు పెంచింది. ఇక చివరి బంతికి 2 పరుగులు చేయాల్సి ఉండగా రిచా జెస్ జోనాసన్ వేసిన బంతిని నేరుగా ఫీల్డర్ చేతికి కొట్టింది. షెఫాలీ వర్మ విసిరిన త్రోకు జోనాసన్ వెంటనే స్పందించడం, రిచాను రనౌట్ చేయడంతో బెంగళూరు 1 పరుగు తేడాతో పరాజయం పాలైంది.

## ఎంఎస్ ధోనీని తలపించిన బంగ్లా కీపర్

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అత్యుత్తమ ఫినిషర్, విజయవంతమైన కెప్టెన్ మాత్రమే కాదు.. బెస్ట్ వికెట్ కీపర్ కూడా. రెప్పపాటులో స్టంపౌట్ చేయడం మహీ ప్రత్యేకత. ఒక్కోసారి ఫీల్డర్లు విసిరే బంతులను అందుకుని.. వికెట్లను చూడకుండానే బెయిల్స్ పడేసి రనౌట్ చేస్తుంటాడు. నో-లుక్ రనౌట్ చేయడం మహీ వల్లనే సాధ్యం. ఇలా ఎందరో ట్రై చేసి.. విఫలమైన సందర్భాలు ఉన్నాయి. అయితే తాజాగా బంగ్లాదేశ్ వికెట్ కీపర్ లిటన్ దాస్.. ఎంఎస్ ధోనీని తలపించాడు. తాజాగా శ్రీలంక, బంగ్లాదేశ్ జట్ల మధ్య సిల్హెట్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడో టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచులో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 174 రన్స్ చేసింది. ఇన్నింగ్స్ చివరి బంతిని ముస్తాఫిజుర్ రెహమాన్ వేయగా.. షనక లాంగాన్ మీదుగా షాట్ ఆడాడు. సింగిల్ తీసిన షనక.. డబుల్స్‌కు ప్రయత్నించాడు. బంగ్లా ఫీల్డర్ రిషద్ హొస్సేన్ బంతిని అందుకొని కీపర్ లిటన్ దాస్‌కు విసిరాడు. బంతిని అందుకున్న దాస్..



వికెట్లను చూడకుండానే వెనక నుంచి బెయిల్స్‌ను పడగొట్టాడు. దాంతో షనక రానౌట్ అయ్యాడు.లిటన్ దాస్ అద్భుత కీపింగ్ స్కిల్స్ చూసి మైదానంలోని ఆటగాళ్లు మాత్రమే కాదు.. ప్రేక్షకులు కూడా షాక్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోకి లైకుల, కామెంట్ల వర్షం కురుస్తోంది. 'లిటన్ దాస్ సూపర్', 'లిటన్ దాస్ గ్రేట్ వర్క్', 'ఎంఎస్ ధోనీని తలపించావ్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 2016లో రాస్ టేలర్‌ను మహీ నో-లుక్ రనౌట్ చేశాడు. ఇక ఈ మ్యాచులో శ్రీలంక 28 పరుగుల తేడాతో గెలిచింది. ఛేదనలో బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com